నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




ఆదివారం 8, డిసెంబర్ 2024 8 పేజీలు



# మహిళను చంపిన మావోయిస్టులు

- ఇన్ఫార్మర్ నెపంతో హత్య
- మావోయిస్టులు మహిళను చంపడం మూడవసారి
- సిఆర్పిఎఫ్ క్యాంపుకు కూతవేటు దూరంలో ఘటన
- భయాందోళనలో ప్రజలు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్) : వరుస ఎన్కౌంటర్లకు ప్రతీకారంగా మావోయిస్టులు హత్యలకు తెగబడుతున్నారు. ఇన్ ఫార్మర్ల నెపంతో దారుణంగా చంపుతున్నారు. బీజాపూర్ జిల్లా బాసగూడెం ఏరియాలో ఇన్ ఫార్మర్ నేపంతో ఒక మహిళను మావోయిస్టులు హత్య చేయడం కలకలం రేపింది. బాసగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తగా పని చేస్తున్న లక్ష్మిని శుక్రవారం రాత్రి వేళ మావోయిస్టులు హత్య చేసారు. రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో లక్ష్మి ఇంటికి వచ్చిన మావోయిస్టులు ఆమెను ఇంటి నుండి బయటకు తీసుకు వెళ్లి పదునైన ఆయుధాలతో హత్య చేసారు. తల్లితో మావోయిస్టులు గొడవ పడుతున్న సమయంలో ఆమె కొడుకు అక్కడికి వచ్చి తల్లిని రక్షించేందుకు ప్రయత్నించడంతో అతడిని నెట్టివేసి ఆమెను చంపారు. ఇన్ ఫార్మర్ గా వ్యవహరిస్తున్నందునే అంగన్వాడీ కార్యకర్త లక్ష్మిని హత్య చేశామని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించామని అయినప్పటికీ తన పద్ధతి మార్చుకోకపోవడం వల్లనే ఆమెను శిక్షించామని తెలుపుతూ మద్దేడు ఏరియా కమిటీ పేరుతో సంఘటనా స్థలంలో లేఖను వదిలారు.

2లో



# కంప్యూటర్కు ధీటుగా ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్‌కు అవకాశాలు : గుండాల కృష్ణ

యస్.బి.ఐ.టి.లో ఘనంగా ఈ.సి.ఈ. మరియు ఈ. ఈ.ఈ. స్వాగత వేడుకలు

ఆనందోత్సహాల మధ్య నూతన విద్యార్థులకు ఆహ్వానం

8లో






సారధినగర్ - మామిళ్లగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి

# నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు..



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

7లో



2లో

మహిళా శక్తి భవనాలకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

# ప్రజా సమస్యలపై ప్రస్తావిస్తా : ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)- ఈ నెల తొమ్మిది నుంచి జరబబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తావిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రూ 2 లక్షల లోపు రైతు రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరతానని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పథకం ప్రస్తావిస్తానని, అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రస్తావిస్తానని తెలిపారు. ఇతర ప్రధాన అంశాలను వాయిదా తీర్మానం ప్రవేశపెట్టు ప్రశ్నించనున్నట్లు తెలిపారు.



# చలికాలంలో తీరిన "చన్నీటి" కష్టాలు

- హాస్టల్‌లో సోలార్ వాటర్ హీటర్
- వాటర్ హీటర్ పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్



2లో

ఆదర్శమూర్తికి అశ్రునివాళి



కరిగే కాలంలో తరగని జ్ఞాపకం మీరు...
మా ఆలోచనల్లో ప్రతిరూపం మీరు...
మీ ఆశయం... మీ పట్టుదల...
మీ వ్యక్తిత్వం మాకు మార్గదర్శకం...
మీ అకాల మరణం మాకు తీరనిలోటు. దివికేగిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ...

కీ॥శే॥ గరికపాటి రాఘవయ్య గారు
మరణం: 28-11-2024

భార్య:
గరికపాటి వెంకటరత్నమ్మ

కుమారులు - కోడళ్లు:
గరికపాటి వెంకట్రావు - అన్నపూర్ణ
గరికపాటి ఆంజనేయ ప్రసాద్ - నాగమణి

కూతుళ్లు - అల్లుళ్లు:
చల్లా వెంటరామారావు - సత్యవతి
బోయపాటి నాగశిరోమణి - కీ॥శే॥ అప్పారావు
మనగాల వెంకటేశ్వరరావు-సంధ్యారాణి

మనుమళ్ళు, మనుమరాళ్లు.

పెద్దకర్మ: ది.08.12.2024 ఆదివారం రోజున ఖమ్మం, బైపాస్ రోడ్, భద్రాద్రి కాలనీ, కరుణగిరి ఎదురుగా, సాయిబాబా టెంపుల్ రోడ్, కేంద్రియ విద్యాలయం దగ్గరలోగల మా స్వగృహం నందు జరుగును.

# మహిళను చంపిన మావోయిస్టులు

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనతో బీజాపూర్ జిల్లాలోని ఆదివాసి గ్రామాలలో భయాందోళనలు నెలకొన్నాయి. కాగా మావోయిస్టు ఉద్యమ చరిత్రలో మహిళలను హత్య చేయడం ఇది రెండవసారి. 90వ దశకంలో తూము సరళ, ఈ సంవత్సరంలో కోవర్టుగా మారిందంటూ తమ దళ సభ్యురాలు పల్లెపాటి రాధ, ప్రస్తుతం తిమ్మాపూర్ కు చెందిన లక్ష్మి అను దారుణంగా చంపారు. సిద్ధాంత పరంగా మావోయిస్టులు పసిపిల్లలకు, మహిళలకు హాని తలపెట్టరనే ప్రచారం ఉంది. కానీ తిమ్మాపూర్ లో జరిగిన హత్యను చూస్తే ఈ ప్రచారం అబద్ధమని తేటతెల్లమవుతుందని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. వరుస ఎన్కౌంటర్లతో సభ్యులను కోల్పోతున్న మావోయిస్టు పార్టీ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతూ ఇన్ ఫార్మర్ల నెపం మోపి అమాయకులను హత్యలు చేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. అటవీ ప్రాంత గ్రామాలలో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రజలు భయంతో బిక్కు బిక్కుమని కాలం గడుపుతున్నారు. పి ఎల్ జి ఏ వార్షికోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో భద్రతా బలగాలు దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయి. విస్తృత కుంబింగ్ తో వేట కొనసాగిస్తున్నారు. ఇంత నిర్బంధంలో కూడా సిఆర్పిఎఫ్ క్యాంపుకు కిలోమీటర్ దూరంలోనే మావోయిస్టులు హత్యకు తెగబడటం తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

## మహిళా శక్తి భవనాలకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మహిళా శక్తి భవన సముదాయాల నిర్మాణం కోసం లక్ష్మీదేవిపల్లిలోని ఇల్లందు క్రాస్ రోడ్ లో కేటాయించిన స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావును అక్కడ చేపట్టబోయే నూతన భవన నిర్మాణ అంచనాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి భవనాలకు రూ 5. కోట్ల వ్యయ అంచనాలను రూపొందించినట్లు తెలిపారు. అత్యంత విశాలమైన భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. మహిళా శక్తి భవనాలు అందుబాటులోకి వస్తే స్వయం సహాయక సంఘాలకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీ రాజ్ ఏఈ శివలాల్,సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నేటి పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ , హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెంలో ఖాళీగా ఉన్న స్టెనో, టైపిస్ట్ కమ్ అసిస్టెంట్, రికార్డుఅసిస్టెంట్ పోస్టులకు సింగరేణి ఉమెన్స్ కాలేజీ, కొత్తగూడెంలో ఆదివారం రాత పరీక్షను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తిచేయబడినట్లు తెలిపారు. పరీక్షను సవ్యంగా నిర్వహించేందుకు చైర్మన్, న్యాయ అధికార సంస్థ కార్యదర్శి బి.రామారావు స్వయంగా పరీక్షా కేంద్రమును శనివారం పర్యవేక్షించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌలభ్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## సీఎం కప్పు క్రీడలను ప్రారంభించిన ఎంపీడీవో ధన్సింగ్



**ఇల్లందు టౌన్ ,సూర్య( మేజర్ న్యూస్)–** సుదిమళ్ల గ్రామపంచాయతీలోని జగదాంబ గుంపు లో శనివారం సీఎం కప్ మండల క్రీడా పోటీలను ఇల్లందు ఎంపీడీవోధం సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి ఎంపీడీవో ధన సింగ్ వాలీబాల్ ఆడారు. ఈనెల 10, 11 ,12వ తేదీలలో ఇల్లందు మండల కేంద్రంలో జెకె సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో యువకులకు సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దన్ సింగ్ తెలిపారు. ఇందుకు సంబంధించి క్రీడాకారులు యువకులు తమ పేర్లను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని నమోదు కార్యక్రమంలో క్రీడాకారుల పేర్లు, క్రీడాకారుల యొక్క పాఠశాల నుండి వయసు ధృవపత్రమును, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డు, ఈమెయిల్ ఐడి,నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజహర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ బక్కయ్య, మాజీవార్డు సభ్యులు సుగుణయ్య, తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# చలికాలంలో తీరిన "చన్నీటి" కష్టాలు



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) –** కొత్తగూడెం పట్టణంలోని "పట్టణ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల"లో చదివే 72 మంది విద్యార్థులు చలికాలంలో చన్నీటి తో స్నానం చేస్తూ ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రత్యేక చొరవతో ఆ హాస్టల్లో సోలార్ వాటర్ హీటర్ అమర్చారు. ఈ మేరకు శనివారం వాటర్హీటర్ పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించి పిల్లలకు అవసరమైన వేడి నీరు అందించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా హాస్టల్కు కావలసిన అన్నీ మౌళిక సదుపాయాలు సుమారు రూ.9.50 లక్షలతో సమకూర్చనున్నట్లు, దీనికి సంబంధించిన టెండర్ పనులు కూడా పూర్తి అయ్యాయని, సోమవారం నుండి పనులు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. గతంలో సుమారు రూ.3 లక్షల ఖర్చుతో వంటకు కావలసిన వంట గిన్నెలు, స్టౌలు, పిల్లలకు ప్లేట్స్, గ్లాస్లు, పిల్లలకు కావలసిన చాపలు, దుప్పట్లు, దిండ్లు, మొదలగు వాటిని జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో సమకూర్చారు. ఇవన్నీ పిల్లలకు సరిగా అందాయా లేదా అని కూడా తెలుసుకొని అవన్నీ పిల్లలకు అందించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడెమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజశేఖర్, కొత్తగూడెం మండల విద్యాధికారి ఏం.ప్రభుదయాళ్ పాల్గొన్నారు.

# సేవ రత్న అవార్డు అందుకున్న శంకరమ్మ

### సేవా రత్న అవార్డు బాధ్యతను పెంచింది – శంకరమ్మ





**చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తు సామాజిక కార్యక్రమాలు పాల్గొంటున్న బడికెల శంకరమ్మ సేవారత్న అవార్డు అందుకున్నారు. శనివారం అంతర్జాతీయ సామజిక వేత్తల దినోత్సవ వేడుకలను, జాతీయ ప్రతిభా పురస్కారాల వేడుక విజయవాడ గాంధీనగర్లో గల హెూటల్ ఐలాపురం ప్రక్కన గల ఐలాపురం కన్వెన్షన్ సెంటర్ 1 వ ఫ్లోర్లో అద్దంకి రాజాపాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రామవరం యుపిహెచ్సిలో విధులు నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామంలో ఉండే శంకరమ్మ సేవారత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ సేవరత్న అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, తన బాధ్యతను మరింతగా పెంచిందన్నారు. ఇంకా సామాజిక కార్యక్రమాలలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని శంకరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సభాధ్యక్షులు ఎం.బాలగంగాధర్ తిలక్ పూర్వ కార్యదర్శి మీడియా అకాడమీ, జ్యోతి ప్రజ్వలన వెన్నం శ్రావణి ఎండి శ్రావణి మీడియా, ప్రత్యేక ఆహ్వానితులు చప్పిడి రాజశేఖర్ కోఆర్డినేటర్ ఎన్ఆర్ఐ టిడిపి సెల్, టిడిపి సెంట్రల్ ఆఫీస్, డి.సెరిల్ రీచ్ డైరెక్టర్ యూత్ ఎంపవర్మెంట్ విజయవాడ, సుశీల్ కుమార్ ప్రముఖ సామాజికవేత్త వ్యవస్థాపకులు సంరక్ష సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖా అధికారుల హామీతో ప్రజా సంఘాల దీక్ష విరమణ

### చెరువులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేస్తామన్న ఈఈ బాబురావు

### జాప్యం జరిగితే ఆమరణ దీక్షకు సిద్ధమంటున్న ప్రజా సంఘాలు



**జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్) –** మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటల ఆక్రమణలను అరికట్టాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట గత 3 రోజులుగా ప్రజాసంఘాల నాయకుల శాంతియుత దీక్షను ఇరిగేషన్ అధికారుల హామీతో విరమించారు.ప్రజా సంఘాల నాయకులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని శనివారం ఈఈ బాబూరావు,డిఈ కిషోర్ సందర్శించారు.ఈ సందర్భంగా నాయకులు ఈఈతో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఆక్రమణకు గురైయ్యాయని,చెరువులు,కుంటలకు సర్వే నిర్వహించి కబ్జాదారుల ఆధీనంలో ఉన్న చెరువు భూములను స్వాధీనం చేసుకుని హద్దులను ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకు వివరించారు.నియోజకవర్గ ఇరిగేషన్ ఈఈ బాబురావు కు ఆక్రమణలకు గురైన చెరువులను కొండలను స్వాధీనం చేసుకుని హద్దులు నిర్మించాలని వినతిపత్రం అందించారు.గతంలో ఉన్న నక్షాను పరిగణంలోకి తీసుకుని హద్దులు నిర్మించాలని కోరారు.సర్వే నిర్వహణలో తాత్సారం చేస్తే ఆమరణ దీక్షలో పాల్గొంటామని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.అతి త్వరలో చెరువులు కుంటలకు సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేస్తామని ఈఈ బాబురావు స్పష్టమైన హామీ ఇవ్వడంతో శాంతియూత దీక్షను విరమించారు.ఈ కార్యక్రమంలో భారతీయ గోర్బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్నాయక్, బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, మాల మహానాడు మండల అధ్యక్షుడు బదుగు వీరస్వామి, పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రమణ్య షష్టి వేడుకలు..





వైభవంగా స్వామివారి కల్యాణం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని పలు దేవాలయాల్లో శనివారం సుబ్రమణ్య షష్టిని పరిష్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామి ప్రతిమలకు పాలాభిషేకాలు ప్రత్యేక పూజలు ప్రధాన అర్చకులు నిర్వహించారు. మండల పరిధిలోని నామవరం గ్రామంలో వేచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ యోగేశ్వర ఆలయానికి ఉప ఆలయంగా ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సుబ్రమణ్య షష్టి వేడుకలు నిర్వహించారు. ఉదయించే స్వామివారికి పంచామృత అభిషేకాలు, పుష్పార్చన నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు తేరళ వెంకట శివరామకృష్ణమూర్తి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ కళ్యాణ ప్రాముఖ్యత వ్యాఖ్యానం చేస్తూ జరిపించారు. కళ్యాణాన్ని వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు సుధీర ప్రాంతాల నుండి సైతం భక్తులు విచ్చేశారు. స్వామివారి కళ్యాణ తలంబ్రాలు మహిళలకు ఒడిలో తీసుకుంటే కన్యలకు కళ్యాణ ప్రాప్తి, మహిళలకు సంతాన ప్రాప్తి జరుగుతుందని విశ్వాసంతో తలంబ్రాలు తీసుకోవటానికి పోటెత్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా ప్రసాద, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారికి పుష్పాలంకరణ మంగళహారతి ఉయ్యాల సేవ కన్నుల విందుగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రాంభమైన గ్రామ స్థాయి సిఎం కప్ ఆటల పోటీలు

**జిల్లా పరిషత్ స్కూల్ లో ప్రారంభించిన ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ ఆటల పోటీలను శనివారం ఎంపీడీవో దగ్గుల కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులను పరిచయ కార్యక్రమ అనంతరం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి బాలబాలికలను క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం కలుగుతుందని, బాలబాలికల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు యువతీ యువకులను మండల స్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ ఆటల పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసీరామ్, ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శి ఆదూరి హరిబాబు, వెంగన్నపాలెం సెక్రటరీ లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13 జేఏసి ధర్నాను జయప్రదం చేయండి



**భూక్య లక్ష్మణ్, షేక్ యాకూబ్ షా వలి**

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం నికై కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్ పంచాయతీరాజ్ శాఖ కార్యాలయం ముందు ఈనెల 13 న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు భూక్య లక్ష్మణ్, టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, రి.నం.96 టియుసిఐ అనుబంధం ముఖ్యుల సమావేశం శనివారం పాయం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు భూక్య లక్ష్మణ్ టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఉన్న వేతనంపై 30% పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12, 650 గ్రామపంచాయతీల్లో సుమారు 50 వేల మంది కార్మికులు వివిధ కేటగిరిలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారనీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పంచాయితీ కార్మికులు సుమారు 34 రోజులు సమ్మె చేస్తే కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందనీ, పంచాయతీ కార్మికుల సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్న వారి సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కల్పించుకొని కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలనివారు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో పంచాయితీ కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, సపవట్, వెంకన్న, గోపి, కౌసల్య పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన నేతాజీ యువజన సంఘం

**నేతాజీ యువజన సంఘం సేవలు ఆదర్శనీయం**

**పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** మానవసేవే మాధవసేవ గా భావించి నిరాశ్రయులు, అభాగ్యులకు నేతాజీ యువజన సంఘం అందిస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత సేవా భావం అలవర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు పిలుపునిచ్చారు. శనివారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో పాల్వంచలోని పెద్దమ్మ తల్లి గుడి, బస్టాండ్ సెంటర్, సీ కాలనీ గేట్, తదితర ప్రాంతాల్లోని నిరాశ్రయులకు నూకల రంగారావు చేతుల మీదుగా రగ్గులు, బ్రెడ్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ నేతాజీ యువజన సంఘం చేస్తున్న సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా చలికాలంలో ఫుట్ పాత్ లపై ఉండే నిరాశ్రయులకు రగ్గులను పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.జె.కె. అహ్మద్, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు, డాక్టర్ నామా బుచ్చయ్య, సీనియర్ జర్నలిస్ట్ లు యం.డి. జైనుల బుద్దీన్, అబ్బు రాం, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి జూనియర్ అసిస్టెంట్ రేణుక, యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షుడు సోమిశెట్టి భార్గవ్ సాయి, జనతా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఏవి రాఘవ, సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, యం.డి.అబ్దుల్ రజాక్, జె.బిక్షం, సయ్యద్ అంజద్, కొమ్రరాజు విజయ్, ఓం ప్రకాష్, యం.డి.ఏజాజ్, యం.డి. ఆసిఫ్, యం.శ్రీరాము, యం.కృష్ణ, కొల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు

**మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామస్థాయిలో ఉన్న యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే గ్రామస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి సంజీవరావు అన్నారు. శనివారం చంద్రుగొండ మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో గ్రామస్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. చంద్రుగొండ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో నిర్వహించిన పోటీలను మండల ప్రత్యేక అధికారి సంజీవరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్పు కైవసం చేసుకునేందుకు పంచాయతీ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు రోజులపాటు గ్రామస్థాయిలో నిర్వహించి అక్కడ గెలుపొందిన క్రీడాకారులను మండల స్థాయిలో క్రీడలు నిర్వహించి. మండల స్థాయిలో గెలుపొందిన వారిని జిల్లా కమిటీకి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అండర్ 14 విభాగంలో అథ్లెటిక్స్, అండర్ 19 విభాగంలో వాలీబాల్, 20 ఏళ్ళు పైబడిన వారికి కోకో, కబడ్డీ, పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లత, ఫిజికల్ డైరెక్టర్ సృజన, ఆరిఫ్, ఎంపీడీవో కార్యాలయం సూపరిండెంట్ శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలి

**కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రం సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం,కాకర్ల గ్రామంలో వద్ద కొనుగోలు కేంద్రాలను శనివారం జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. మండల రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని కల్లాలో బాగా ఆరబెట్టి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోకి తేవాలని,17 తేమ శాతం వచ్చిన సన్న రకానికి క్వింటాకు రూ 2320 లు, రూ 500 బోనస్ ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని విక్రయించిన 2,3 రోజుల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వాతి బిందు, సొసైటీ అధ్యక్షులు చీమలపాటి భిక్షం, సొసైటీ కార్యాలయ సెక్రటరీ రమణారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు బస్సు డిపో నుండి మహబూబాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి

**ఎమ్మెల్యే కోరం వినతి పత్రం అందజేసిన రామచంద్రపురం గ్రామస్తులు**



**ఇల్లందు రూరల్,సూర్య(మేజర్ న్యూస్) –** ఇల్లందు బస్ డిపో నుండి మహబూబాబాద్ జిల్లాకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు రామచంద్రపురం గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇల్లందు బస్ డిపో నుండి రొంపేడు, రామగుండలా, రాంచంద్రపురం, నారాయణ పురం, కంబాలపల్లి, కోత్తురు, బీమ్లా తండా, కారుకొండ, బయ్యారం కూ మహబూబాబాద్ జిల్లా వరకు ఉండబడిన ఏజెన్సీ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం తో పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు, అదేవిధంగా ఈ గ్రామాలకు వెళ్లడానికి ఆటోల సదుపాయం లేకపోవడంతో ప్రయాణికులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే ఇల్లందు బస్ డిపో నుండి మహబూబాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల ప్రయాణికుల బాధను తీర్చాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తప్పకుండా ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ స్వామి తారాచంద్ బానోత్ జామ్లా, గంగారపు భిక్షపతి, తోగరు కొమురయ్య, బానోత్ కోటి, రాము, కోరం చిన్న జంపయ్య, చీమల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**రైతు సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని రావికంపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు ఇమ్మడి శ్రీనివాస్ మిర్చి తోటలో నాలుగు రోజుల క్రితం కొంతమంది ఈర్ష, స్వభావంతో కలుపు మందు కలపడం వలన సుమారుగా మూడు ఎకరాల మిర్చి పంట పూర్తిగా ఎండిపోయిందని దీంతో ఆ రైతుకు సుమారు రూ 10లక్షలు నష్టం వాటిల్లిందని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మండల రైతు సంఘం నాయకులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల బృందం విజ్ఞప్తి చేసారు. శనివారం నష్టపోయిన మిర్చి పంటను రైతు సంఘం నాయకులు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఇదే నియోజకవర్గంలో ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి, ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ఆ రైతు కుటుంబానికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే ఎమ్మెల్యే ద్వారా మంత్రులను కలిసి తగు న్యాయం జరిగేలా చూస్తానని కౌలు రైతుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, గుంపెన సహకార సంఘం సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు మేడా మోహన్ రావు, రైతులు, నాయకులు, గాలం రవి, ఇనుముల స్వామి, ఇమ్మడి జగన్, రామారావు, జవ్వాజి నరసింహారావు, కుంచపు కన్నయ్య మల్లెం వెంకటేశ్వర్లు, కుశల నరేష్, బుక్య రంగా, పెండ్యాల సైదులు, మద్దిరాల చినపిచ్చయ్య, మెంతుల ముత్తయ్య, రామకృష్ణ, వేముల ప్రసాద్, తదితర రైతులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### ఎస్ఐ. డి.సందీప్ కుమార్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇల్లందు జాతీయ సేవాపథకం విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన బాలల వసతి గృహంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ అధ్యక్షతన యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎస్ఐ.సందీప్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను పరిచయం పేరుతో వికృతచర్యలకు పాల్పడి, దూషించడం, హేళన చేయడం ఏడిపించడం భయభ్రాంతులకు గురిచేయడం లాంటి కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప పావని అన్నారు. ర్యాగింగ్ నిషేధ చట్టం -1997 ప్రకారం సెక్షన్ 4 లో పేర్కొనిన విధంగా ఆరు నెలలు జైలు శిక్షతో పాటు రూ. 1000 వరకు జరిమానా ఉంటుందన్నారు. ఎంజాయ్ ముఖ్యము కాదని మీ భవిష్యత్తు ముఖ్య మన్నారు మానవ జీవితం అద్దం లాంటిదని విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని, పరిగెత్తే కాళ్లు పనిచేసే చేతులు రాష్ట్రానికి దేశానికి ఎంతైనా అవసరమని కావున గంజాయికి డ్రగ్స్ కి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు డ్రగ్స్ వాడితే సహనం కోల్పోయి మీ జీవితాన్ని సర్వం కోల్పోకుండా చూసుకోవాలని కోరారు. అమూల్యమైన సమయాన్ని వృథం చేసుకోవద్దు అని సాధ్యమైనంత వరకు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని,క్రమశిక్షణతో ఉంటూ తల్లిదండ్రులు, సమాజానికి మంచిపేరు తేవాలని ర్యాగింగ్ కు పాల్పడ వద్దన్నారు. ఏటీడిఓ ఎస్. రాధమ్మ మేడం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు సాఫ్ట్వేర్ మేనేజర్ శ్యామ్ గారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద పెనుభూతం డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్ అన్నారు వీటిని నిర్మూలనకు అందరూ కూడా అవగాహన కలిగి ఉండాలని కోరుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు 14 నెంబర్ బస్తీ వార్డు కౌన్సిలర్ సంద బిందు మాట్లాడుతూ నేటి యువత రేపటి పౌరులు కావున ర్యాగింగ్ కు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ మరో ప్రోగ్రాం ఆఫీసర్ లైబ్రరీ అసోసియేషన్ నాయకులు కలం ప్రసాద్ , మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, ఎస్టీ వసతి గృహం వార్డెన్ చందు, ఎస్ టి బి హెచ్ హాస్టల్ వార్డెన్ భరత్ కుమార్ ఏఎన్ఎం శిరోమణి, సంద ప్రవీణ్ కుమార్, ఏ ఎస్ ఫ నాయకులు హరీష్ ,ఎస్ టి వసతి గృహ సహాయ కులు, సుబ్రహ్మణ్యం, బిసి వసతి గృహ సహాయకులు వినోద్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో రాణించాలి





### సీఎం కప్ పోటీలను ప్రారంభించిన కొత్వాల

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ, చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించి, జాతీయ, అంతర్జాతీయంగా పేరొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1 సంవత్సరం పాలన పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నది. దానిలో భాగంగా శనివారం పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో సీఎం కప్ క్రీడా పోటీలను మండలంలోని పంచాయతీ స్థాయి పోటీలను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నది. శనివారం క్రీడా పోటీలను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడాకారులు గ్రామస్థాయి నుండి దేశస్థాయిలో ఆడటానికి నైపుణ్యం పొందాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారికి తగు శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారికి అంతర్జాతీయంగా గుర్తింపు పొందేలా చర్యలు తీసుకుంటున్నారని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల వాలీబాల్ ని కొట్టి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎన్ పరంధామరెడ్డి, తహసీల్దార్ జి వివేక్, ఎంపీడీఓ బి నారాయణ, ఎంఈఓ శ్రీరామ్మూర్తి, ఏపిఓ రంగా, ఏపిఎం రాంబాబు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు మెలిగే మహేష్, పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, బండి నాగరాజు, ఉండేటి శాంతివర్ధన్, పాకలపాటి రోశయ్యచౌదరీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో బస్సు సర్వీసులను పెంచాలని బస్సు డిపో ముందు ధర్నా






### ప్రజా పందా మాసలైన్.

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు నుంచి ఖమ్మం కొత్తగూడెం మహబూబాబాద్ వరంగల్ హైదరాబాద్ తో పాటు గ్రామీణ ప్రాంతాలకు బస్సు సర్వీసులను పెంచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారంఆ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఇల్లెందు బస్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వేలాది బస్సులను రద్దు చేయటం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బస్టాండ్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ,ఈ ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే రద్దు చేసిన బస్సు సర్వీస్‌లను పునరుద్ధరించాలని ఇల్లందు నుండి ఖమ్మం కొత్తగూడెం మహబూబాబాద్ హైదరాబాద్ వరంగల్ తదితర సుదూర ప్రాంతాలకు బస్సు సర్వీసులు పెంచాలనీ, గ్రామీణ ప్రాంతాలకు ముఖ్యంగా మాణిక్యారం,ఎల్లన్న నగర్, వీరాపురం, మశివాగు, చీమలపాడు,చెట్టుపల్లి, బోడు, కారేపల్లి,గంగారం తదితర ప్రాంతాలకు బస్సు సర్వీస్ లను నడపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లెందు బస్టాండ్ లో సౌకర్యాలను మెరుగుపరచాలని ఇంధన సౌకర్యం మెకానికులను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చ, బుర్ర రాఘవులు, పాయం వెంకన్న ,ఎదలపల్లి సావిత్రి, ముత్తక్క, ధర్మన్న, వాంకుడోత్ శంకర్, శాంతారావు ,మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పేట కాంప్లెక్స్‌లో చిత్రకళ పోటీలు

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) –** అశ్వారావుపేట కాంప్లెక్స్‌లోని వివిధ పాఠశాలల విద్యార్థులకు శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో చిత్రకళాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేసి ఫలితాలను ప్రకటించారు. ప్రథమ బహుమతి వైహర్షిత, ( నెహ్రూనగర్), ద్వితీయ బహుమతి సి.హెచ్.సాయిలక్ష్మి తేజశ్రీ (నందమూరి నగర్) తృతీయ బహుమతి: సి.హెచ్.విష్ణు, (ఉర్దూ ప్రాథమిక పాఠశాల) సాధించగా గాంధీబొమ్మసెంటర్ కన్సొలేషన్ బహుమతులు సి.హెచ్.మోక్ష, చిన్నంశెట్టిబజార్ జె.రిషి, పేటమాలపల్లి, ఎ వీక్షిత, అశ్వారావుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిఆర్పి పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ పనులను పరిశీలించిన ఎఫ్.డి.వో కోటేశ్వరరావు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ అటవీశాఖ రేంజ్ పరిధిలోని మద్దుకూరు సెక్షన్ కంపార్ట్మెంట్ 95 లోని ప్లాంటేషన్ పనులను శనివారం కొత్తగూడెం ఎఫ్.డి.వో కోటేశ్వరరావు పరిశీలించారు. 15 హెక్టార్ల మారుజాతి ప్లాంటేషన్ ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల్లో నిప్పు పెట్టరాదని దానివల్ల జరిగే నష్టాన్ని గురించి సిబ్బందికి తెలిపారు. అక్రమంగా పోడు నరకరాదన్నారు. అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అడవులకు నిప్పు పెట్టకుండా అన్ని గ్రామాల్లో ఉన్న ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఆయనతోపాటు శిక్షణ అధికారులు అమరేందర్ సింగ్, రామకృష్ణ, బీట్ అధికారి భాస్కర్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీతా ధారణ పోటీలలో మేటి త్రివేణి విద్యార్థులు





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) –** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి విద్యార్థులు తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందు దర్మప్రచార పరిషత్ వారు సంయుక్తంగా మాస్టర్ ఇ. కె. విద్యాలయం వేదికగా నిర్వహించిన శ్రీమద్భగవద్గీతా ధారణ పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి సీనియర్ విభాగములో ప్రథమ బహుమతి (చిరాగ్ త్రిపాఠి), ద్వితీయ బహుమతి (తేజోమయి శ్రీనిజ హాసిని) కైవసం చేసుకోగా జూనియర్ విభాగములో కన్సోలేషన్ బహుమతి (యస్వి త్రిపాఠి), సాధించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమములో గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వై.వి. సురేష్, శ్రీనివాస్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, కృష్ణ పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం పాయం వెంకటేశ్వర్లు





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గంటారావం దినపత్రిక పాత్రికేయుడు రాధాకృష్ణ తండ్రి పర్శబోయిన లక్ష్మయ్య దశదిన కర్మలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై ఆయన చిత్రపటానికి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే టిఎస్‌యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు

### సంఘ కార్యనిర్వాహక అధ్యక్షులు రాజయ్య, ప్రధాన కార్యదర్శి తావూరియా




**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) 5వ జిల్లా మహాసభలు ఆదివారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో 9 గంటలకు బైక్ ర్యాలీతో ప్రారంభం కానున్నాయని ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎం రాజయ్య ప్రధాన కార్యదర్శి డి.తావూరియాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బైక్ ర్యాలీ అనంతరం 10 గంటలకు జరిగే ప్రారంభ సభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి పాల్గొననున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం ప్రతినిధుల సభ 2 గంటలకు ప్రారంభమవుతుందని, ప్రతినిధుల సభలో కార్యకలాపాల నివేదిక చర్చ ఆమోదం అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కిషోర్‌సింగ్, ఎన్.కృష్ణ, జిల్లా కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే తెలంగాణకు ఏడు నవోదయ విద్యాలయాలు

**–బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు మంజూరు కావటం బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. తెలంగాణకు 21 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని తాము కోరితే కేంద్రం ఏడు నవోదయ విద్యాలయాలను మాత్రమే మంజూరి చేసిందన్నారు. ఈ మేరకు శనివారం లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపి ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజల సౌకర్యార్థం 2016 సంవత్సరంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నూతనంగా ఏర్పడిన జిల్లాలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభ లో నామ కేంద్ర మంత్రులకు లేఖలు రాయడంతో పాటు పలుమార్లు పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకించి మాట్లాడటం, ప్రశ్నలు కూడా సంధించిన సందర్భాన్ని మాజీ ఎంపీ నామ గుర్తు చేశారు. నూతన జిల్లాలు ఏర్పాటుకు ముందు రాష్ట్రం లో కేవలం 9 జిల్లాల్లోనే నవోదయ విద్యాలయాలు ఉండేవని మిగిలిన జిల్లాల్లో కూడా నవోదయ విద్యాలయాలు మంజూరు కావాలని ఆ సమయంలోనే సీఎం కేసీఆర్ కూడా ప్రధానికి లేఖ రాశారని నామ గుర్తుచేశారు.

**–పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ గళం వినిపించిన నామ**

పార్లమెంట్ కు ఎన్నిక అయిన నాటి నుండే తెలంగాణ గళం వినిపించిన నామ అందులో భాగంగా 2019 లోక్‌సభలో బోధన సిబ్బంది రిజర్వేషన్ బిల్లు–2019 పై చర్చ సందర్భంగా కూడా నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరానని గుర్తు చేశారు. 2022 మార్చిలో నూతనంగా ఏర్పడిన జిల్లాలకు నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొత్త జిల్లాలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇంకా నూతన జిల్లాలలో కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు జరగలేదని అందుకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం తోపాటుగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల, పెద్దపల్లి, వరంగల్ రూరల్, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, వికారాబాద్, మెడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం పలుమార్లు కోరడం జరిగిందన్నారు.

**నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా వెనుకబడిన ప్రాంతాల విద్యాభివృద్ధి**

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం ఏర్పాటు వలన రాష్ట్రంలోనే అత్యధిక షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు జనాభా కలిగిన ఈ జిల్లాలో గిరిజనుల అక్షరాస్యత స్థాయి పెరుగుతుందని, అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం తో పాటు అన్ని వర్గాల విద్యార్థులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని నామ పేర్కొన్నారు. అంతే కాకుండా సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని, కొత్త విద్యాలయాలతో విద్యారంగ అభివృద్ధి సులభమవుతుందని తెలిపారు. ఈ నవోదయ విద్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెస్తే గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రతిభావంతులైన విద్యార్థులకు పెద్ద ప్రోత్సాహం లభిస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మంజూరైన కొత్త ఏడు నవోదయ విద్యాలయాలతో రాష్ట్రంలో వాటి మొత్తం సంఖ్య 16కి చేరిందన్నారు.

# శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోవాలి

**–అర్బన్ ఎం.ఈ.ఓ: శైలజాలక్ష్మి**

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



నేటి విద్యార్థులు మారుతున్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా శాస్త్ర– సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఖమ్మం అర్బన్ మండల విద్యాశాఖ అధికారిణి కె.వి శైలజా లక్ష్మి అన్నారు. స్థానిక మమత ఆసుపత్రి రోడ్డు నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్లో నాసా సెటిల్మెంట్ కాంటెస్టో పాల్గొనే విద్యార్థులకు శనివారం నాసా కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం పుస్తక పఠనానికి కాకుండా, నేటి కంప్యూటర్ యుగంలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. నాసా అంతరిక్ష పరిశోధన పోటీలలో పాల్గొనే విద్యార్థులు తమ ప్రదర్శన ఆకృతులను స్వతహాగా తయారు చేసే విధంగా ఉండాలన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ గత సంవత్సరం తమ విద్యార్థులు నాసా స్పేస్ కాంటెస్టో ప్రపంచ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యార్థులు మంచి ప్రదర్శనలు తయారుచేసి ప్రపంచ స్థాయిలో ముందంజలో నిలవాలని ఆమె ఆకాంక్షించారు. నేడు ఏ సమాచారం కావాలన్నా గూగుల్లో వెతకడం సర్వ సాధారణ అయిపోయిందని, ఇందుకు భిన్నంగా విద్యార్థులు వినూత్న రీతిలో ఆలోచించి సొంత స్వత:సిద్ధంగా ప్రదర్శన ఆకృతులను తయారు చేయాలని ప్రిన్సిపాల్ శర్మ తెలిపారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలలో దీనికి అనుగుణంగా విద్యాబోధన కొనసాగడం శుభ పరిణామం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డిజిఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టీ.ఎల్.ఎన్.శర్మ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సపాల్ కృష్ణారెడ్డి, ఐ.పీ.ఎల్. ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, డీన్స్ కె.వి.ఆర్, నాసా ప్రోగ్రాం ఇన్చార్జి సుధాకర్ రెడ్డి, జగదీష్, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**– అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**







గ్రామీణ క్రీడలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని మండల విద్యాశాఖ అధికారి దావల పుల్లయ్య, మండల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి నవీన్‌లు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన వారోత్సవాల్లో భాగంగా యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సీఎం కప్ క్రీడా పోటీలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోఅట్ట హాసంగా ప్రారంభమయ్యాయి. రావినూతల ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, జానకీపురం ఉన్నత పాఠశాలలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి నవీన్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసంతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని క్రీడలు గ్రామస్థాయిలో యువతలో ప్రతిభను గుర్తించేందుకు దోహదపడతాయని అన్నారు. క్రీడల వల్ల యువత దృఢంగా తయారవుతారని, చిన్నతనం నుండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, యువత క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని, యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తూ ఐక్యత ఏర్పాటుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. పలు గ్రామాల్లో క్రీడా పోటీలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం

**వైరాసూర్యమేజర్ న్యూస్:**





వైరా లయన్స్ క్లబ్ లయన్స్ కంటి హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో విజయవంతమైంది కల్లూరు మండలం తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు 72 మంది కి డాక్టర్ జి రవిచంద్ర కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రూరల్ గ్రామాల్లో మంచి స్పందన లభిస్తోందని తెలిపారు శిబిరాన్ని విజయవంతం చేసిన స్థానికులను అభినందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, చింతోజు నాగేశ్వరరావు పాఠశాల హెడ్ మాస్టర్ నంద్యాల వెంకటేశ్వరరావు తోటకూర శేషగిరిరావు వై బుచ్చి రామారావు బి రామారావు లయన్స్ కంటి ఆస్పత్రి కాంపౌండర్లు జి నాగేశ్వరరావు కే గోపి ఎం మమత జి రాణి సుమా దేవి తదితరులు పాల్గొన్నారు.

# వెంకీట్యాతండాలో ఘనంగా అయ్యప్పల ఇరుముడి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్7)మండల పరిధిలోని వెంకిట్యాతండాలో శనివారం అయ్యప్ప మాలధారుల మహా ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు బానోతు బాలు నాయక్, సంక సాంబ ల ఆధ్వర్యంలో మండల దీక్షా 41 రోజుల పాటు నిత్య పూజలు చేసిన మాలదారులకు ఇరుముడి కట్టు వేడకను జరిపారు. అయ్యప్ప మాలదారులు ఇరుముడితో శబరిమల్కె బయలుదేరారు. ఇరుముడి వేడుకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మండల గిరిజన పాఠశాలలో సందర్శించిన డీడీ



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్7)మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాలలను డిప్యూటీ డైరక్టర్ విజయలక్ష్మి శనివారం సందర్శించారు. లావుడ్యాతండా గిరిజన ప్రాథమిక పాఠశాలకు సందర్శించిన డీడీ విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు. పాఠ్యాంశాలను చదివించటం చతుర్విధ ప్రక్రియలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. తరగతిలో వెనకబడి విద్యార్థులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో రుపొందించిన ఉద్దీపకము పుస్తకాలను, అంగ్లం, గణితంలో ప్రత్యేకమైన పుస్తకాలు విద్యార్థులకు పంపిణి పై ఆరా తీశారు. ఐటీడీఏ ద్వారా అందిస్తున్న ఈ పుస్తకాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని డీడీ తెలిపారు. డీడీ వెంట ఎస్సీఆర్పీ బాల, హెచ్ఎం కేలోత్ రాములు ఉన్నారు.

## పెనుబల్లిలో సాయిబాబాల బిక్షాటన





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సాయిబాబా మాల ధారణ స్వాములు శనివారం పెనుబల్లి మండలంలో బిక్షాటన చేప ట్టారు. పెనుపల్లి మండలం పెనుబల్లి గ్రామంలో పెనుబల్లి సాయి పీఠం గురు సాయి బొర్రా శ్రీనివాసరావు ఆధ్వర్యం లో మండలం రోజులు సాయి దీక్షలో భాగంగా పెనుబల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగు తూ జోలీ కట్టుకొని బిక్షాటన చేశారు. గ్రామ ప్రజలు సాయిఃనాధునికి బిక్షాన్ని సమర్పించారు. బిక్షాటనలో భక్తులు సమర్పించిన కానుకలను షిరిడి సాయి నాధుని సమర్పించి సాయి దునికట్టు పర్వదినాన అన్న ప్రసాదంగా భక్తులకి సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో వేముల సాంబశివరావు సాయి, రాంబాబు సాయి, మురళి సాయి,రామారావు సాయి, ఇతర స్థాయి మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం

**– పెనుబల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన**

**– కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేతల ప్రభుత్వం**

**– ఎమ్మెల్యే రాగమయి దయానంద్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలాన్ని ప్రగతి పదంలో ముందుకు నడిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని ఎమ్యాల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శనివారం ఆమె ప్రారంభించారు. పెనుబల్లి గ్రామంలో రూ.50 లక్షలు తో సీసీ రోడ్లు కు శంకుస్థాపన రూ. 20 లక్షలు పల్లె దవాఖాన ఆయుష్మాన్ కేంద్రం భావనం ప్రారంభించారు. వివిం బంజర్ రూ. 10 లక్షలు రామచంద్ర రావు బంజర్ లో రూ. 10 లక్షలు తో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన, ఎడ్ల బంజర, రంగారావు బంజర ఎడ్ల బంజర్ నుండి లింగగూడెం క్రాస్ రోడ్డు వరకు రూ. 1.10 కోట్లు తో బిటి రోడ్డుకు శంకుస్థాపన రూ. 20 లక్షలు సీసీ రోడ్లు, గణేష్ పాడులో రూ. 25 లక్షల సిసి రోడ్లు శంకుస్థాపన చేశారు. గుట్టపాడులో రూ. 20 సిసి రోడ్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఏడాది కాలంలో తెలంగాణ రాష్ట్ర%శీ% లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన పథకాలు గురించి గ్రామ ప్రజలకు వివరించారు... గ్రామ, పట్టణాల్లో మహిళలకు అందుతున్న ఉచిత బస్సు, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు 500 రూపాయలకు



గ్యాస్ పథకం గురించి గ్రామ మహిళలకు తెలియజేసారు.. అనంతరం పెనుబల్లి గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన గ్రామ అభివృద్ధి ని ప్రజలకు వివరించారు... కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని త్వరలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు జరుగుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, తాసిల్దార్ గంట ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమరాజు సీతారామారావు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, నియోజ కవర్గ యూత్ ప్రెసిడెంట్ పసుమర్తి విశ్వనాథ్, సీనియర్ నాయకులు చీకటి రామారావు,చీకటి నరసింహారావు, అలుగోజు చిన్న స్వామి, కీసర శ్రీనివాస్ రెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, రవి, మాధవ రెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, బుక్కా కృష్ణవేణి, కరీముల్లా, వంగ నిరంజన్ గౌడ్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా దామోదర్, కిషోర్ పోతురాజు, సతీష్, యడ్ల వెంకటేశ్వరరావు, కిరణ్,ఆనంద్,రామిశెట్టి మనోహర్ నాయుడు, ఆది, శ్రీను, నరసింహ రెడ్డి, సురేష్, రమేష్, కావిడి శ్రీను, దొంతు మాధవరావు, కాబట్టి సత్యనా రాయణ, శీలం వెంకటేష్ రెడ్డి, ఐలూరు వెంకటేశ్వర్లు, ఈడ కమలాకర్, కర్రి కమలాకర్,ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మొబైల్ యాప్ పై శిక్షణ



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టనున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక ప్రత్యేక మొబైల్ యాప్ పై శనివారం పంచాయతీ కార్యదర్శులకు, ఇందిర క్రాంతి పథకం సీసీ, ఉపాధి సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం మండల కేంద్రమైన బోనకల్ లోని స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రజాపాలన అందిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారులను గుర్తించేందుకు దరఖాస్తు చేసుకొనుటకు మొబైల్ యాప్ లో 35 ప్రశ్నలను ఏ విధంగా నమోదు చేయాలో సిబ్బందికి సూచించారు. ఈ యాప్ ద్వారా లబ్ధిదారులు స్వయంగా నమోదు చేసుకోవచ్చుని, అధికారులు ఇళ్లకు వచ్చినప్పుడు వివరాలు నమోదు చేస్తారన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రూరావత్ రమాదేవి, మండల పంచాయతీ విస్తరణ అధికారి వివికె శాస్త్రి, ఐకెపి ఎపిఎం పద్మలత, ఉపాధి ఏపీవో కృష్ణకుమారి పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా విడుదల



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషనన్ల ముసాయిదా జాబితాను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, మండల పరిషత్ కార్యాలయం లోని నోటీసు బోర్డులపై ఉంచామని ఎంపీడీవో రురావత్ రమాదేవి శనివారం ప్రకటనలో తెలిపారు. గుర్తించిన పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏవైనా సలహాలు, అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 7వ తేదీ నుండి డిసెంబర్ 12వ తేదీ లోపు కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలపాలని ఆమె సూచించారు.

## ప్రతి చౌక దుకణాలను బలోపేతం చేయాలి..

**–ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్7)మండల పేదలకు ఆహార భద్రత కల్పించే చౌకదుకాణాలను బలోపేతం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతి డిమండ్ చేశారు. శనివారం చౌకదుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో కారేపల్లి మండలంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ చౌకదుకాణాలు కేవలం బియ్యం పంపిణికే పరిమితం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్‌కు నివారించటానికి,అధిక ధరల నుండి పేదలను రక్షించటానికి రేషన్ షాపుల ద్వారా కేరళ తరహాలో సన్న బియ్యంతో పాటు 14 రకాల వస్తువులను అందజేయాలన్నారు. తెల్లరేషన్ కార ్డలు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని, 10 ఏండ్లుగా రేషన్ కార్డులేక అనేక కుటుంబాలు అవస్థలు పడుతున్నారన్నారు.వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.నిత్యం చౌకదుకాణాలపై నిఘా ఏర్పాటు చేయటం ద్వారా ప్రజాపంపిణి వ్యవస్థ పటిష్టపడుతుందన్నారు. ప్రజాపంపిణి వ్యవస్థపై సంతకాల సేకరించి జిల్లా కలెక్టర్‌కు అందజేయున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మేకల మౌనిక,బానోత్ శారద,పచ్చిపాల గురులక్ష్మి,ఇదిగాని శారద,కే.రమ్య, వెంకటమ, లలిత,పద్మ,రాంబాయి,రాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల ఉద్రిక్తలకు స్వస్తి ఫలకాలి.. దుగ్గి కృష్ణ

**–జిల్లాలో ఐటీడీఏ లేక అందని సంక్షేమ పథకాలు – గిరిజన సంఘం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్7) జిల్లాలో ఏజన్సీలో పోడు భూముల ఉద్రిక్తలకు ప్రభుత్వం పలికేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.శనివారం సింగరేణిలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో దుగ్గి కృష్ణ మాట్లాడుతూ పోడు సమస్య ఇంకా పరిష్కారం కాలేదన్నారు. గిరిజనులతో పాటు గిరిజనేతర పేదల సాగులో ఉన్న పోడుపై తాత్సర్యం లేకుండా పేదలకు హక్కులు కల్పించాలన్నారు.హక్కు పత్రాలు ఉన్న పోడులో బోర్ల నిర్మాణం,విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు.ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ లేక సంక్షేమ పథకాలకు గిరిజనులు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చి విస్మరించిందన్నారు.గిరిజనుల అభివృద్ధికి పాలకులలో చిత్తశుద్ది లోపించిందని విమర్శించారు.జిల్లాలోని ఏజన్సీ మండలాలలో ప్రభుత్వ డిగ్రీ, సాంకేతిక విద్యా కళాశాలలు



ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీలు భర్తీ చేయాలని, గిరిజన విద్యా లయాల్లో వసతుల కల్పనలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు.గిరిజన సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు.

ఈసమావేశంలో గిరిజన సంఘం నాయకులు కరపటి సీతారాములు,బండ్ల జోగయ్య,చరప వీరస్వామి,మల్లయ్య, సూరబాక ధనమ్మ,గంగరాజు,సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 08 డిసెంబర్ 2024

# నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు..

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు













మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉపయోగపడాలని, తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే, రైల్వే అధికారులను కలిసి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నట్లు తెలిపారు. తర్వాతి ప్రభుత్వం లో ఉండగా, నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. తిరిగి గత సంవత్సరం పనులు చేపట్టి, సంవత్సర కాలంలోనే పట్టుబట్టి, సమస్యలు పరిష్కరించి, పనులు పూర్తి చేసుకొని ఉపయోగంలోకి తెచ్చుకున్నామన్నారు. నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలకు వెలుగుమట్ల పార్క్ ఒక మంచి సందర్శన స్థలంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టామని అన్నారు. నగరానికి దగ్గర్లో 500 ఎకరాల స్థలం దొరకడం జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. ఖమ్మం ఖిల్లా ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రోప్ వే మంజూరు చేసుకున్నట్లు, ప్రతిరోజు ఖిల్లా నుండి పట్టణ ప్రాంతాన్ని సందర్శించే విధంగా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులు ఏ జబ్బులకు గురికాకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉంచాలని, దీనిపై మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఖమ్మం పట్టణం ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి తెలిపారు.పట్టణీకరణ బాగా జరుగుతుందని, గ్రామీణ ప్రజలు బ్రతుకు దేరువు కోసం, వైద్యం, సౌకర్యాల కోసం పట్టణాలకు వస్తున్నారని, ప్రతి సంవత్సరం పట్టణ జనాభా పెరుగుతుందని మంత్రి తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతగా, భవిష్యత్ తరాలకు వీలుగా మాస్టర్ ప్లాన్ చేపట్టాలని, క్రమపద్ధతిలో పట్టణాల అభివృద్ధి చేపట్టాలని, లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. మురికికూపంగా ఉన్న ఖమ్మం ఇప్పుడిప్పుడే తేరుకుంటుందని, అభివృద్ధికి నిధులు, ప్రజల సహకారం కావాలని మంత్రి అన్నారు. నష్ట పోయే ప్రజలకు అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మంత్రి తెలిపారు. ఇటీవలి వరదల్లో సర్వం కోల్పోయి, నరకయాతన అనుభవించి, కట్టుబట్టలతో ప్రజలు వచ్చినపుడు చాలా బాధ కలిగినట్లు మంత్రి అన్నారు. మనం చేసిన కర్మలతోనే ఈ పరిస్థితి వచ్చినట్లు, నాలాలు, అలుగులు పూడ్చామని, అన్నిటిపై కట్టడాలు కట్టి, నీరు పోకుండా చేస్తే, నీరు మన ఇండ్లలోకి వచ్చిందని అన్నారు. రోడ్ల విస్తరణ, కాల్వలు త్రవ్విన భవిష్యత్ కోసం చేపడతామని, ప్రజల సౌకర్యాలు, సంతోషానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు. పోలీసులు లా అండ్ ఆర్డర్ నిర్భీతిగా, నిక్కచ్చిగా చేపట్టాలని, డ్రగ్స్, గంజాయిపై పకడ్బందీ నియంత్రణ చేయాలని మంత్రి అన్నారు. ఉన్నతాధికారులు వారానికి ఒకసారి సమావేశమై, జిల్లాలో సమస్యలు, చేపట్టాల్సిన పనుల గురించి చర్చించుకుని, అభివృద్ధి, సంక్షేమం కొరకు ఏం చేయాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, జిల్లా సస్యశ్యామలంగా, అన్ని వర్గాల వారు అన్నదమ్ముల్లా కలిసి వుండేలా తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 50 శాతానికి ఎక్కువ జనాభా పట్టణాల్లో నివసిస్తుందని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తి చేసుకున్నట్లు, జనాభా 27 లక్షలు ఉండగా, కార్పొరేషన్ జనాభా సుమారు ఆరున్నర నుండి ఏడు లక్షల వరకు ఉంటుందని అన్నారు.ప్రణాళికాబద్ధంగా మాస్టర్ ప్లాన్ ఏర్పరచుకొని, పట్టణాల అభివృద్ధి చేయాలని, రోడ్లు, వీధి వ్యాపారులు, వసతులు, గ్రీన్ స్పేస్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పట్టణంలో ప్రతి సౌకర్యం అద్భుతంగా అందించాలని, ఆసుపత్రుల్లో చికిత్స, డాక్టర్ల వ్యవహారశైలి, అందుబాటులో మందులు, రోగులకు సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, టీచర్ల హాజరు అన్ని అంశాలపై దృష్టి పెట్టావన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కుపై దృష్టి పెట్టి, ప్రజలు సందర్శించేలా ప్రణాళిక చేపట్టామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సెంట్రలైజ్ కిచెన్ పెట్టి, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు చేపట్టామని, 12 పాఠశాలల్లో వుయ్ కెన్ లర్న్ కార్యక్రమం చేపట్టి మన పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక చేశామన్నారు. ఒక పెద్ద ప్రణాళిక పెట్టుకున్నప్పుడు, చిన్న చిన్న అంశాలపై దృష్టి పెట్టే అవసరం ఉంటుందని, అటువంటి దూరదృష్టి, ఆలోచనతో మంత్రివర్యులు మార్గదర్శనం చేస్తున్నారని అన్నారు. ఇది అండర్ బ్రిడ్జి ప్రారంభం అయినా, ఎంతో అవస్థలు పడుతున్న ప్రజల అవసరాలు తీర్చడానికి పెట్టుకున్న కార్యక్రమం అని అన్నారు. నిజంగా అవసరం ఎక్కడ ఉందో గమనించి పెట్టుకున్న అద్భుతమైన ప్రక్రియ అని, ఇంకా అవసరాలు త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు కన్నం వైష్ణవి, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 పరీక్షా కేంద్రాల ఏర్పాటు.. కలెక్టర్**

**-ఈ నెల 9 నుండి హాల్ టికెట్ల డౌన్లోడ్ చేసుకోవాలి.. కలెక్టర్**

**-ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలు.. కలెక్టర్**

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఈ నెల 15, 16 తేదీల్లో జరగబోయే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో 85 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పరీక్షలు ఈ నెల 15, 16 తేదీల్లో ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు రెండు సెషన్లుగా వుంటాయని ఆయన తెలిపారు.అభ్యర్థులు పరీక్షల హాల్ టికెట్లు ఈ నెల 9 నుండి డౌన్లోడ్ కు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం సెషన్ పరీక్షకు, పరీక్షా కేంద్రం గేట్ ను ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారని, గేటు మూసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించరని కలెక్టర్ అన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్ర లకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు.పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి లొకేషన్ చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైజెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని , చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని కలెక్టర్ అన్నారు. డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లో ఫోటో స్పష్టంగా లేకున్న, సరిగా కన్పించకున్న అభ్యర్థులు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివరిసారి చదివిన కళాశాల ప్రిన్సిపాల్ తో అటెస్ట్ చేయించి, పరీక్షా కేంద్ర ఇన్విజిలేటర్ కి అందజేయాలన్నారు. అభ్యర్థులు అర్హత గల స్క్రైబ్ ను/ కాంపెంసేటరి సమయాన్ని సదరం ధ్రువీకరణ/అపెండిక్స్-3 తో పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ కు సుమర్పించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించిన సూచనలను విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా

**- జక్కిడి శివచరణ్ రెడ్డి, - బానోత్ కోటేష్ నాయక్**

**-శాలువతో సత్కరించిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్**

ఖమ్మం (సూర్య బ్యూరో):



డిసెంబర్ 7 రఘునాథపాలెం మండలం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎలక్షన్ లో మొన్న వెలువడిన ఫలితాలలో ఎమ్మెల్సీ బలమురి వెంకట్ మీద రెండు లక్షల 17వేలకు పైగా ఓట్లతో భారీ మెజార్టీతో విజయం సాధించిన జక్కిడి శివచరణ్ రెడ్డికి హైదరాబాద్ లోనీ వారి నివాసంలో శాలువాతో సత్కరించి బొకేతో అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ కోటేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో జక్కడి అన్న ప్యానెల్ లో రాష్ట్ర అంతట గెలిచిన యూత్ కాంగ్రెస్ అన్న తమ్ములందరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది జక్కిడి అన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో నన్ను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ అందరికీ భవిష్యత్తులో సముచిత స్థానం ఉంటదని పార్టీ కోసం ఎల్లప్పుడు కష్టపడే వారికి పార్టీలో భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోతు కోటేష్ నాయక్ పాల్గొని అభినందనలు తెలియజేశారు

# సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పూర్తి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు**

**- పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి తో కలిసి పనుల పరిశీలన**

ఖమ్మం రూరల్ : సూర్య మేజర్ న్యూస్





సంక్రాంతి నాటికి మద్దులపల్లి వ్యవ సాయ మార్కెట్ నిర్మాణం పూర్తవు తుందని ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి శనివారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి ఆదేశాలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో మార్కెట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మార్కెట్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులపై పూర్తి దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, అంబటి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# కంప్యూటర్కు ధీటుగా ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్‌కు అవకాశాలు

## -గుండాల కృష్ణ, -యస్.బి.ఐ.టి.లో ఘనంగా ఈ.సి.ఈ. మరియు ఈ. ఈ.ఈ. స్వాగత వేడుకలు

## -ఆనందోత్సహాల మధ్య నూతన విద్యార్థులకు ఆహ్వానం






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పెరుగుతున్న కంప్యూటర్ సైన్స్ కోర్సుల ఆదరణ తో రానున్న రోజులలో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్కు విపరీతమైన కొరత ఏర్పడే అవకాశం ఉందని తద్వారా నైపుణ్యం కలిగిన ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ.ఈ. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉన్నట్లు యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వపి ంచిన స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోబొటిక్స్, డ్రైవర్స్ కార్ మరియు పారిశ్రామిక రంగాలలో కంప్యూటర్ సైన్స్ కు ధీటుగా ఎలక్ట్రికల్ విద్యార్థులకు మంచి ఆదరణ లభిస్తుందని వారికి సూచించారు .ప్రభుత్వరంగ సంస్థలలో ప్రత్యేకించి జెన్కో, ట్రాన్స్కో, బి.హెచ్.ఈ.యల్, మరియు ఇతర రంగాలలో మెరుగైన ఉద్యోగ అవకాశాలతో పాటు కంప్యూటర్ సైన్స్ సంబందిత కోర్సులను నేర్చుకోవడం ద్వారా రెండు విధాల ఎలక్ట్రికల్ విద్యార్థులకు ఉపాధి సులభతరం అవుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. జర్మనీ, కొరియా మరియు జపాన్




వంటి దేశాలలో కూడా విపరీతమైన డిమాండ్ కలిగిన ఏకైక కోర్సు ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ అని వారు అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్ను అనుసంధానం చేయడం ద్వారా రోబోటిక్స్ మరియు ఎంబడెడ్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన కోర్సుల తో మెడికల్ రోబోటిక్స్, రోబోటిక్స్ సర్జరీలు వంటివి ఆవిష్కరించగ లిగామని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. వి.ఎల్.యస్.ఐ., మరియు ఎంబడెడ్ సిస్టమ్స్ వంటి కోర్సుల పై విద్యార్థులు దృష్టి సారించాలని వారు అభిప్రాయపడ్డారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ. ఈ. విభాగ అధిపతులు డా. అమిత్ బింధాజ్, డా.టి. చరణ్ సింగ్ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు. డా. యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ప్రధమ చికిత్స కేంద్రం

## -ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ (కలెక్టరేట్) ఉద్యోగుల సౌకర్యార్థం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రధమ చికిత్స కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్ లో పని చేయుచున్న వివిధ శాఖల ఉద్యోగుల కొంకు ప్రధమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.




చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే, ఇట్టి ప్రధమ చికిత్స కేంద్ర సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. డి. కళావతి బాయి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అన్ని విభాగాల ప్రోగ్రామ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అన్ని ఏసీ బస్సుల్లో బేసిక్ టికెట్ చార్జీ పై 10%సబ్సిడీ ని ప్రకటించిన రోడ్డు రవాణా సంస్థ

## - తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ- ఖమ్మం రీజియన్

**ఖమ్మం రీజనల్ మేనేజర్**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అన్ని ఏసి బస్సులో బేసిక్ టికెట్ చార్జీ పై 10% సబ్సిడీని ప్రకటించడం జరిగిందని ఖమ్మం టి జి యస్ ఆర్టీసీ రీజినల్ మేజర్ సరి రామ్ తెలిపారు ఈ ఆఫర్ ఏసీ స్లీపర్ మరియు రాజధాని బస్సులలో ఈనెల 31 వరకు ఈ ప్రత్యేకమైన ఆఫర్ వర్తించనుంది. ఖమ్మం నుండి హైదరాబాద్ కు 23 ఏసీ బస్సులు నడుపుతుండగా ఇంతకుముందు 490 రూపాయలు ఛార్జింగ్ ఉండగా 10% రాయితీతో 450 రూపాయలతో ప్రయాణం చేయవచ్చు, అదేవిధంగా ఖమ్మం నుండి విశాఖపట్నం1 బస్సు నడుపుతుండగా 1020 రూపాయలు ఛార్జింగ్ ఉండగా ఇప్పుడు 930 ఛార్జ్ చేయపడుతుంది.





సత్తుపల్లి నుండి బిహెచ్ఐఎల్ కు 3 ఏసీ బస్సులు నడుపుతుండగా 730 రూపాయలు కి 670 ఛార్జ్ తో ప్రయాణించవచ్చు భద్రాచలం నుండి హైదరాబాదుకు 5 బస్సులు నడుపుతుండగా 770 రూపాయలు కి 700 ఛార్జ్ తో ప్రయాణించవచ్చు. మరియు పాల్వంచ నుండి మియాపూర్న్ 2 ఏసీ బస్సులు నడుపుతుండగా 770 రూపాయలు కి 710 ఛార్జ్ తో ప్రయాణించవచ్చు. ఈ ఆఫర్ ను ఉపయోగించి పైన తెలుపబడిన బస్సులలో 10% తగ్గింపు టికెట్ చార్జితో సౌకర్యవంతమైన ప్రయాణం చేయగలరు. ఈ తగ్గింపు తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఏసీ బస్సుల ద్వారా అందుబాటులో ఉన్న అన్ని రూట్లలో వర్తించబడుతుంది. ఈ అవకాశాన్ని ప్రయాణికుల సద్వినియోగం చేసుకోగలరు. సీట్ల బుకింగ్ కొరకు ఆర్టీసీ వెబ్సైట్ www.tgsrtcbus.in సంప్రదించగలరు.

# కన్నుల పండుగగా నవభారత్ 45వ క్రీడా సంబరం





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**
పట్టణ పరిధిలోని నవభారత్ పబ్లిక్ పాఠశాల 45 వ వార్షిక క్రీడా దినోత్సవ సంబరాలు శనివారం అత్యం త వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్, విశిష్ట అతిథిగా కె.ఆర్.వి శ్యాంసుందర్ (సెక్రెటరీ జనరల్, రింగ్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా), (జాతీయస్థాయి టెన్నికా యిట్ ఆటగాడు) నవ లిమిటెడ్ జి.యం(సి. ఎస్. ఆర్)యం.జి.యం. ప్రసాద్ హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ యం.వి శ్రీనివాస్ రెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం అతిథులు పాఠశాల విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ కవాతుని తిలకించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ విద్యా సంవత్సరంగాను క్రీడాజ్యోతిని వెలిగించే గౌరవాన్ని సి.బి.ఎస్.ఈ క్లస్టర్ లెవెల్ అండర్ -19 విభాగంలో గోల్డ్ మెడలిస్ట్ టి. జ్ఞానవి దక్కించుకున్నది. తదనంతరం విద్యార్థులకు అథ్లెటిక్స్ ట్రాక్ పై 17 క్రీడాంశాల్లో పోటీలను క్రీడా శిక్షకులు నిర్వహించారు. అనంతరం ప్రీ ప్రైమరీ చిన్నారులు ప్రదర్శించిన" ఫిట్నెస్ మంత్ర" అనే ధారావాహిక నృత్యం వీక్షకులను ఆలోచింపజేసింది. మారుతున్న జీవనశైలిలో మానవ మనుగడకు శరీర వ్యాయామం యొక్క ఉపయోగాలను మరియు వాటి ఆవశ్యకతను చిన్నారులు వారి నటనతో చక్కగా వివరించారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన వివిధ "ఆకృతులు గల పిరమిడ్లు" జాతీయత భావాన్ని పెంపొందింపజేసే "భారత్ కి షాన్" ,'జుంబా'... నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల వ్యాయామ శిక్షకులు లక్ష్మీ వార్షిక నివేదికను సమర్పించారు. తదుపరి విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా ఎస్.పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు మానసికోల్లాసానికి, శరీర దారుఢ్యానికి ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత



సమాజంలో ఉపాధ్యాయునికి తరగతి గదిలో స్వేచ్ఛనిస్తే, వారు విద్యార్థులను అత్యు న్నత రంగాలలో తీర్చిదిద్దడం లో సఫలీకృతం అవుతారని తల్లిదండ్రులకు సూచనలిచ్చారు. అభ్యసనం అనేది నిరంతర ప్రక్రియని, ఏ వయసులో వారైనా నేర్చుకునే తపన పెరగాలని అన్నారు. నవభారత్ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించడం వలనే, తెలంగాణలోనే అత్యున్నత విలువలు గల విద్యాసంస్థగా నిలిచిందని కొనియాడారు. విశిష్ట అతిధి శ్యాంసుందర్ గారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో జరిగిన క్రీడలను చూసి 1982వ సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన ఏషియన్ క్రీడలను తలపించాయని ఎంతగానో కొనియాడారు.చివరగా పాఠశాల జెండాను అవనతం చేసి బీటింగ్ ద ట్రీట్ తో ఈ కార్యక్రమాన్ని ముగించారు. తదనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం వారి కరతాళ ధ్వనులతో అతిథులను సాగనంపారు. ఈకార్యక్రమానికి పాఠశాల వైస్. ప్రిన్సిపాల్ ఎ. శ్రీదేవి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# బచ్చోడు ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**-ఆశయ సాధనలో కృష్ణ మాదిగ వ్యక్తి కాదు శక్తి**

**-తిరుమలాయపాలెం మండలం ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి ఇన్చార్జి వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఆశయ సాధనలో మందకృష్ణ మాదిగ వ్యక్తి కాదు శక్తి అని మండల ఇన్చార్జి వడ్లముడి వెల్లడించారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్ ) మహాజన సోషలిస్ట్ పార్టీ( ఎం ఎస్ పి ) ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎంపిక జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ఇచ్చినటు వంటి రిజర్వేషన్ ఫలాలు ఉమ్మడిగా 59 కులాలు అనుభవించాల్సిన రిజర్వేషన్లను ఒక మాల సామాజిక వర్గమే అనుభవిస్తోంది. కాబట్టి గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీల వర్గీకరణ ఉద్యమం ఈ తెలుగు రాష్ట్రాల్లో 1994లో మొదలై 1999 నుండి 2004 వరకు ఎస్సీ వర్గీకరణ సాధించి మహాజనులకు ఆ ఫలాలు అందించింది. సుదీర్ఘ పోరాటంలో ఏడుగురు జడ్జీల సుప్రీం కోర్ట్ ధర్మాసనం ఆగస్టు 1వ తారీకున రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకుని హక్కును కల్పిస్తూ తీర్మానించనైనది ఎవరి జనాభా దామాషా ప్రకారం వారి వాటా దక్కాలని సదుద్దేశంతో సామాజిక న్యాయానికి కట్టుబడ్డ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ తీర్పుని ఇవ్వడం జరిగింది. ఆనాడు తీర్పు వచ్చిన 20 నిమిషాల వ్యవధిలోనే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిగారు నిండు అసెంబ్లీలో వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పినారు. ఇప్పటికైనా మౌనం వీడలాని ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులు చింత్రియాల నాగభూషణం,గొర్రెపాటి దర్గయ్య,మండల కో ఇన్చార్జి పగిడిపల్లి బాబు,రాంగోపాల్,గ్రామ అధ్యక్షుడు నందిపాటి మల్లేష్,ఉపాధ్యక్షుడు సతీష్,ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి నాగరాజు,సహాయ కార్యదర్శి గోర్రపాటి శ్రీకాంత్,కోశాధికారి గొర్రెపాటి రవి,సభ్యులు గొర్రుపాటి గణేష్,చంటి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి ఖమ్మం రూరల్ మండల నూతన కమిటీల నిర్మాణ సదస్సును జయప్రదం చేయండి

**-ఎంఎస్పీ జాతీయ నాయకులు కమ్మ రూరల్ మండలం ఇంచార్జ్ వంగూరి ఆనందరావుమాదిగ**



**ఖమ్మం రూరల్ , సూర్య మేజర్ న్యూస్ :-**

డిసెంబర్ 11వ తేదీన ఖమ్మం రూరలు మండల పరిధిలోని మారెమ్మ గుడి దగ్గర రాధా పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే ఖమ్మం రూరల్ మండల ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి నూతన మండల కమిటీల నిర్మాణ సదస్సును జయప్రదం చేయాల్సిందిగా ఎంఎస్పీ జాతీయ నాయకులు మరియు ఖమ్మం రూరల్ మండల ఇంచార్జి వంగూరి ఆనందరావు మాదిగ పిలుపునిచ్చినారు ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పల్లెగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దారమళ్ళ నాగయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలును కావాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలకి మాత్రమే జీవో అమలు ను జాప్యం చేస్తూ మేనమేషాలు లెక్కబెడుతున్నాడని ఈ విధానం సరి అయినది కాదని తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మాదిగ మాదిగ ఉప్పు కులాలకు సామాజిక న్యాయాన్ని అందించే ఎస్సీ వర్గీకరణ జీవోను అమలు చేయవలసిందిగా కోరినారు డిసెంబర్ 11వ తేదీన మారెమ్మ గుడి దగ్గర రాధా పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు జరిగే ఈ నూతన మండల నిర్మాణ కమిటీల సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జాతీయ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఏపూర్ వెంకటేశ్వరావు మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటి ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ ఇప్పేపల్లి అశోక్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలియజేసినారు కావున ఖమ్మం రూరల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు బుడగ జంగాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నూతన మండల కమిటీల నిర్మాణ సదస్సును జయప్రదం చేయవలసిందిగా కోరినారు ఈ గ్రామ సభలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఖమ్మం రూరల్ మండలం కోఆర్డినేటర్ తనకం జనార్దన్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్చార్జి సిరిపురపు బొందయ్య మాదిగ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు పల్లెగూడెం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షులుగా నారపొంగు లెనిన్ మాదిగ నూతన గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలుగా మొనగాల గురవమ్మ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది గ్రామ కమిటీ బాధ్యులుగా మునగాల మహేష్ సంజీవరావు నెమలి నిఖిల్ మాదిగ బంక నాగేశ్వరావు మాదిగ మునగాల తరుణ్ మాదిగ మునగాల సిద్దు మాదిగ మంగళంపల్లి సాయి మాదిగ మునగాల వెంకటేష్ మాదిగ మునగాల వర్షిత్ మాదిగ కొత్తపల్లి ఆనంద్ మాదిగ మహిళ కమిటీ బాధ్యులుగా నారపంగు గురమ్మ మాదిగ మునగాల భవాని మాదిగ దార మల్ల లక్ష్మీ మాదిగ మునగాల మరియమ్మ మాదిగ మునగాల చిన్న మరియమ్మ మాదిగ బంక అరుణ మాదిగ మునగాల అనురాధ మాదిగ వేదమ్మ మాదిగ భద్రమ్మ కొత్తపల్లి సుమలత మునగాల శారద గోపమ్మ ఆరమల్ల తిరపమ్మ ఈ గ్రామ సభలో ఈ నూతన గ్రామ కమిటీల బాధ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గ్రామ సభకు గ్రామ పెద్దలు మాదిగ మహిళలు మాదిగ యువకులు అధిక సంఖ్యలో ఈ సభలో పాల్గొన్నారు.

# ఈనెల 12న ఎస్సీ వర్గీకరణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏక సభ్య కమిషన్ వినతుల స్వీకరణ

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ ఈనెల 12.న విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి ఖమ్మం ( ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాల పరిధిలో బహిరంగ విచారణ కు వస్తున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలియ జేశారని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని (ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం) ఎస్సీ కులాల సంఘ నాయకులు, అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం నందు హాజరై తమ తమ వినతులు ఇవ్వాలని షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులను కోరారు. ఈ విచారణ 12 వ తేది ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ స్వీకరిస్తారని తెలిపారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి... ఏం ఎల్ ఏ రామదాసు

**-యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా రెడ్డిబోయిన..**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

యూత్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులుగా కొణిజర్ల గ్రామానికి చెందిన రెడ్డిబొయున. ముత్తారావు ఎన్నికైనారు. పదవికోసం 12 మంది పోటీపడగా పార్టీ విదేయుడుగా పనిచేసిన రెడ్డబోయిన. ముత్తారావు అన్లైన్ లో జరిగిన ఎన్నికల్లో 521 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. స్థానిక మాజీ సర్పంచ్ సూరంపల్లి. రామారావు ముఖ్య అనుచరుడిగా పేరున్న తను పోటీలో నెగ్గటంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైరా ఏం ఎల్ ఏ మాలొత్. రాందాస్ నాయక్ ముత్తరావు ను అభినందించారు. యూత్ పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా సామాజిక స్పృహతో సమాజ పట్ల గౌరంగా వుండాలని సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభ్రిద్ధి కోసం ముఖ్యమంత్రి కష్టపడుతున్నారని ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బీసీ కులానికి చెందిన విద్యవంతుడైన ముత్తారావు గత కొన్నేళ్లుగా పార్టీ కోసం పనిచేస్తూ గుర్తించి గెలిపించిన తనను రాజ్యసభ సభ్యులు మాజీ మంత్రి రేణుకా చౌదరి చరవాని ద్వారా అభినందించారు. ఈ సందర్భంగా ముత్తరావు ని మండలపార్టి అధ్యక్షులు వద్దే. నారాయణ, సొసైటీ వైస్ చైర్ నెల్లూరి. రమేష్,కొణతం. ఉమ శంకర్,గూదే. శేఖర్, కాశీమళ్ళ. భాస్కర్,సుధాకర్,సతీష్ అభినందించారు.

# చెరుకు రైతుల సంక్షేమమే యాజమాన్యం లక్ష్యం

**-చెరుకు క్రషింగ్ ప్రారంభం**

**-అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై.కోటయ్య**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

చెరుకు రైతుల సంక్షేమమే మధు కాన్ షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం లక్ష్యమని ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై.కోటయ్య పేర్కొన్నాం. మండలం లోని రాజేశ్వరపురం లోని మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ లో 2024-25 సీజన్ క్రషింగ్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత సీజన్ లో 2,31,270 లక్షల మెట్రిక్ టన్నుల గానుగాడించి 9.90 శాతం రికవరీ సాధించినట్లు తెలిపారు. ఫ్యాక్టరీ ఇబ్బందులలో ఉన్నప్పటికీ రైతుల ప్రయోజనం కోసం,అనేక రాయితీలు, ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన చెరుకు ను దిగుబడి వచ్చేలా రైతులు చూసుకోవాలని -సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు అదనంగా రూ.116 కలిపి మెట్రిక్ టన్ను కు రూ.3.400 చొప్పున అందించనున్నటు తెలిపారు. గత ఏడాది కంటే ఈ సీజన్లో టన్నుకు 210,రూపాయలు అదనంగా అందించినట్లు పేర్కొన్నారు. కొత్తగా చెరుకు వేసే రైతులకు ఎకరానికి మూడు టన్నులు విత్తనం లేదా... 10,200 రూపాయల విలువగల నర్సరీ మొక్కలను అందించినట్లు తెలిపారు. 01.10.2024 నుంచి 31.05.2025 మధ్య నాటిన రైతులకు మాత్రమే విత్తన రాయితీ ని అందిస్తామని అన్నారు.

చెరుకు క్రషింగ్ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు సకాలంలో చెరుకును ఫ్యాక్టరీకి తీసుకొచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేన్ అసిస్టెంట్ కమిషనర్, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ లు జూకూరి గోపాలరావు,విష్ణువర్ధన్ రెడ్డి,రైతు ప్రతినిధులు అడపాల రమేష్,చింత నిప్పుల సైదులు ,అంజిరెడ్డి, గోపాలరావు,ఎడవల్లి నాగరాజు,రచ్చ నరసింహారావు,బోనగిరి కిరణ్,మంకెన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# "ఒక సంవత్సరం కాంగ్రెస్ పాలనలో రైతాంగ పరిస్థితి ఆగమ్య గోచరం"





**-ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కను తెరవాలి.. లేదంటే స్థానిక ఎన్నికల్లో కనుమరుగైపోతుందా!?**

**-తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా..**

**-దబ్బాలు కొట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ఎన్ని మాటలు చెప్పినా తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వాళ్ళు.. రైతు నమ్మే పరిస్థితి 2 లక్షల లోపు రుణమాఫీ అన్నారు. ఆ పైన ఉన్నది వాళ్ళు కట్టుకుంటారు. మీరిచ్చే రెండు లక్షలు ఇస్తే ఆ రైతు మిగతా డబ్బు చెల్లించుకుంటాడు.ముందు మీరు ఆ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయండి.ఆ పైన ఉన్న డబ్బులు మీరు ఇచ్చిన డబ్బులో తీసుకొని మిగతావి తీసుకుంటారు.ప్రజలను మోసం చేసింది.అన్ని అబద్దాలు చెప్పింది. ఎదుటివారి మీద రాయిసుంటే మన మీదే పడుతుం దని తెలుసుకోవాల్సిన అటువంటి కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం .రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఏది ఈత ఈదాల్సిందే!!? ?సింగరేణి(కారేపల్లి డిసెంబర్7)తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబర్ 9న అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు అనేక వాగ్దానాలు ప్రకటించింది.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా..దబ్బాలు కొట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ..ప్రభుత్వం ఎన్ని మాటలు చెప్పినా తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వాళ్ళు.. ప్రజలను మోసం చేసింది. అన్ని అబద్దాలు చెప్పింది. ఎదుటివారి మీద రాయి ఇసురుతుంటే మన మీదే పడుతుందని తెలుసుకోవాల్సిన అటువంటి కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం.రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఏటికి ఎదురు ఈత ఈదాల్సిందే! !??ప్రధాన మైనవి, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.2 లక్షల రైతు రుణమాఫీ ఇందిరమ్మ రైతు భరోసా పేరుతో భూమి ఉన్న రైతులతో పాటు, ప్రభుత్వం కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.15 వేలు, భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు 3.అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు,4.మూతబడిన చక్కెర కర్మాగారాలు తెరిపించి,పసుపు బోర్డు ఏర్పాటు 5. పంటల బీమా 6. భూమి యాజమాన్య హక్కులను అందించటం 7. నకిలీ విత్తన వ్యాపారులపై పిడి యాక్ట్ . ప్రతీ ఎకరాకు సాగునీరు అందేలా,నిర్దిష్ట సమయంలో అసంపూర్ణ ప్రాజెక్టుల పూర్తి 9.రైతు కమిషన్,కొత్త వ్యవసాయ విధానంలతో పాటు మరిన్ని హామీలను రైతాంగానికి ప్రకటించారు.ఈ హామీలన్నింటిని ఏడాదిలో పూర్తి చేస్తానని ఒక్కో హామీకి తేదీలు కరారు చేశారు.

వాస్తవంగా జరిగిందేమిటీ?

**"రూ.2 లక్షల రైతు రుణమాఫీ"**



రూ.2లక్షల లోపు పంటరుణాన్ని 2024 ఆగష్టు 15లోపు రద్దు చేస్తానని ప్రకటించారు.కానీ ఆగష్టు 15 నాటికి 22,07,067 మందికి రూ.17,869.20కోట్లు మాఫీ చే.నవంబర్ 2024లో 2.80లక్షల మందికి రూ.2,860కోట్లు మాఫీ చేశారు.ప్రభుత్వం అంచనా ప్రకారం 41లక్షల మందికి 31వేల కోట్లు మాఫీ చేయాలి. ఇంకా మాఫీ చేస్తామని మంత్రులు ప్రకటిస్తునే వున్నారు. కానీ అనవసర జాప్యం వల్ల రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు.2024,25కు బ్యాంకర్ల కమిటీ పంట రుణాల కింద రూ.81,477.09 కోట్లు కేటాయించినప్పటికీ వానాకాలం 27,485 కోట్లు మాత్రమే పంట రుణాలిచ్చారు.రైతులు రుణాల కొరకు అధిక వడ్డీకి ప్రైయివేటు వడ్డీ వ్యాపారులపై ఆదారపడి రూ. 20వేల కోట్లకు పైగా అప్పులు తెచ్చారు.దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడం లేదు.

**ఇందిరమ్మ రైతు భరోసా :**

తెలంగాణ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో ప్రవేశపెట్టిన రైతు బంధు 2023 వానాకాలం నాటికి రూ.79,714.49 కోట్లు 65లక్షల మంది రైతులకు పంపిణీ చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం 2023-24కు యాసింగికి 69.86లక్షల మందికి రూ.7,625.75కోట్లు చెల్లించింది. కానీ 2024%-%25 వానాకాలం రైతు భరోసాని ఎగవేసింది. విధాన పరమైన నిర్ణయం శాసనసభలో జరపాలని ఎవరికీ రైతు భరోసా ఇవ్వాలో నిర్ణయించాలని వాయిదా వేశారు. కనీసం యాసింగికి 2025 జనవరి 15 సంక్రాంతి వరకు ఇస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. అమలుకు రైతులు ఎదిరిచూస్తున్నారు.

**"పంటల కొనుగోలు చెయాలి."**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తామని కేవలం ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తున్నారు.రాష్ట్రంలో గతంకన్న ఎక్కువగా 8వేల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,వానాకాలం ఉత్పత్తి మొత్తాన్ని ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామని పదేపదే ప్రకటిస్తున్నారు. అత్యధికంగా 155 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయినట్లు, 90లక్షల టన్నులు మార్కెట్కు వస్తుందని ప్రకటించారు. కొనుగోలుకు రూ.10,547కోట్లు కేటాయిం చారు. కానీ మార్కెట్లలో తేమ, నాణ్యత ప్రమాణాలను కారణాలు చూపి క్వింటాల్కు 5 కిలోల వరకు కోత పెడుతున్నారు. మార్కెట్కు తెచ్చిన ధాన్యం 10 రోజుల వరకు అమ్మకాలు సాగడం లేదు. మార్కెట్లల్లో ప్లాట్ ఫామ్, టార్పాలిన్స్ అందుబాట్లో లేవు. అమ్మిన ధాన్యం డబ్బులు ఆలస్యంగా వేస్తున్నారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొం టున్న మార్కెట్ సమస్యలను పరిష్కరించాలి. మార్కెట్ యార్డ్ల అభివృద్ధికి కనీసం రూ.5 00ల కోట్లు కేటాయించాలి. మేనిఫెస్టోలో ప్రకటించిన 6పంటలకు బోనస్ మద్దతు ధరపై వరికి రూ.500, మొక్కజొన్నకు రూ.330, కందు లు రూ.400, సోయా రూ.450, పత్తి రూ.475, జొన్నలు రూ.292, మద్దతు ధరలు మిరప రూ.15,000లు, పసుపు రూ.12,000లు, ఎర్రజొన్న రూ.3,500, చెరుకు రూ.4,000లు క్వింటాల్కు నిర్ణయిస్తూ ప్రకటించారు. కానీ వాగ్దానానికి భిన్నంగా సన్న ధాన్యానికి రూ.500లు మాత్రమే ఇస్తున్నారు. మొత్తం వరి ధాన్యంలో 30శాతానికిలోపు ఉంది. తక్కువ మంది రైతులకు ప్రయోజనం కలుగుతుంది.



**"పంట బీమా"**

తెలంగాణ రాష్ట్రంలో పిఎం ఫసల్ బీమా నుండి 2000 సంవత్సరంలో బయటికి వచ్చిన తర్వాత,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తిరిగి పంటల బీమా పథకంలో చేరినట్లు ప్రకటించారు. అంతేగాక ప్రీమియం కింద 42,17,670 మందికి రూ.1,433.33కోట్లు విడుదల చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. రైతుల ప్రీమియంను ప్రభుత్వమే భరిస్తుంది. కానీ ఇంతవరకు రైతు పంటల బీమాకు సంబంధించి ఎలాంటి చర్యలు సాగడం లేదు. ఈ సంవత్సరం వానాకాలం 5లక్షల ఎకరాలల్లో "దానాతుపాన్ అక్టోబర్ 24, 25 %-% 2024" పంటలు దెబ్బతిన్నాయి. ఎకరాకు రూ.10 వేల ఇస్తామని ప్రకటించారు. రూ. 95.38కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం 14 రాష్ట్రాలకు రూ.5,858.60 కోట్లు కేటాయించగా, తెలంగాణకు రూ.416.80 కోట్లు మాత్రమే అక్టోబర్ 7%-%2024న కేటాయిస్తూ ప్రకటించింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు కనీసం రూ.20వేలు సహాయం అందించాలి.

**"భూమి యాజమాన్య హక్కులను అందించడం,రక్షణ"**

ధరణి చట్టాన్ని రద్దు చేస్తామని రైతుల ప్రయోజనం కొరకు కొత్త చట్టం రూపొందించటానికి 7గురితో కమీషన్లను వేసింది. ఆ కమీషన్ 2024 ఆగష్టు 8న అఖిల పక్ష సమావేశాన్ని పిలిచి సలహాలు కోరింది. ప్రభుత్వం ప్రకటించిన ముసాయిదాపై అనేక సవరణలు వచ్చాయి. 1. గత ప్రభుత్వం ధరణిలో రద్దు చేసిన "పాసు పుస్తకాల చట్టం 1971 సెక్షన్ 26"దానిని తిరిగి పునరుద్దరించాలని కోరారు. దీని వలన వాస్తవ సాగు దారులకు కౌలు దారులకు హక్కు పునరుద్ధరించబడుతుంది. రిజిస్ట్రేషన్ 19 రకాల భూములకు అంగీకరిస్తూ ముసాయిద చట్టంలో చూపారు.1948 జాగీర్దారి రద్దు కిందగల జాగీర్ భూములు, పాయిగా, సంస్థాన్, మక్తా, అగ్రహార గ్రామం, ఉమ్మీలీ, ముకాసా భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వరాదు. అవి ప్రభుత్వ ఆధినంలోనే ఉంటాయన్న ముసాయిదాను సవరించాలని పాసుపుస్తకాలు ఇవ్వాలని సూచనలు వచ్చాయి. వ్యవసాయ భూములకు, వ్యవసాయ యేతర భూములకు (రియల్ ఎస్టేట్) విడిగా రిజిస్టర్లు తాయారు చేయాలి. 2%-6-%2014 నాటికి తెల్లకాగితాలపై కొనుగోలు చేసిన భూములకు ఆస్తుల బదలాయింపు చట్టం %-%1882, రిజిస్ట్రేషన్ చట్టం%-%1908 ప్రకారం పట్టాలు ఇవ్వబడతాయి.

సాదాబయినామాల గడువును జీవో 150 ప్రకారం 15%-6-%2016 వరకు ఫారం 10 ఇచ్చిన వారికి వర్తింపచేయ్యాలని సలహా వచ్చింది. వీలునామా, వారసత్వ మ్యుటేషన్కు ఎలాంటి రిజిస్ట్రీ ఫీజు వసులు చేయకూడదని, గ్రామంలో రికార్డులను తయారు చేయడానికి రెవెన్యూ విఆర్ఎలను నియమిస్తామని ముసాయిదాలో చెప్పబడిరది. భూముల కేసులపై అఫీల్ చేయడానికి జిల్లా కలెక్టర్ లేదా సిసిఎల్ఎ దగ్గరికి వెళ్లాలని చేసిన సూచనను అఖిల పక్షం వ్యతిరేకించింది. ప్రతి జిల్లా కేంద్రంలో నోడల్ ఆఫీసర్ను పెట్టాలని కోరాయి. ఈ చట్టాన్ని తరహా ఆమోదించి అమలు చేయాలని అఖిల పక్షం కోరింది. ఇది కాక ప్రజా పాలనలో వచ్చిన 1.28 కోట్ల దరఖాస్తుల్లో 70లక్షల దరఖాస్తులు భూసమస్యలకు సంబంధించినవే వాటిని సరిచేయడానికి 20 రోజులు కార్యక్రమం తీసుకొని ఇంత వరకు పెండిరగ్లో పెట్టారు. భూమాత చట్టాన్ని (ధరణి) ఆమోదించి,ప్రజా పాలనలో వచ్చిన భూ దరఖాస్తులను విచారించి వాస్తవ సాగు దారులందరికీ పాసు పుస్తకాలు ఇవ్వాలి.కౌలు దారులకు హక్కులు కల్పించాలి.ఇప్పటికే లక్షలాది మంది సంవత్సర కాలంగా భూసమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ కార్యాలయాలు, సివిల్ కోర్టుల చుట్టు తిరుగుతున్నారు.శాసన సభ సమావేశాలలో ఈ చట్టాలను ఆమోదించాలి.అలాగే ముసాయిదా లోని లోపాలను సరిచేయాలి.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎం.కోదండరెడ్డి కన్వీనర్గా 7గురితో ఏసిన రైతు సంక్షేమ కమీషన్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.రాష్ట్రానికి వ్యవసాయ ప్రణా ళిక రూపొందించాలి. భూసార పరీక్షలు జరిపి పంటల విధానాన్ని రూపొందించి రాష్ట్రాన్ని దిగుమతుల నుండి రక్షించాలి. హార్టికల్చర్ విస్తీర్ణం 12 లక్షల ఎకరాల నుండి 25 లక్షల ఎకరాలకు పెంచారు. కూరగాయలు, నూనె గింజలు, పప్పుదాన్యాలు, పండ్లు తదితర పంటలను దిగుమతుల నుండి ఎగమతులు చేసే దశకు పెంచాలి. కానీ, హార్టికల్చర్, పామాయిల్ కు 50,425 మందికి రూ.227.38కోట్లు కేటాయించారు. పచ్చిరొట్ట ఎరువుకు 2,36,625 మందికి రూ.64,6 5కోట్లు రాయితీని పెంచాలి."నకిలీ విత్తనాలు,పురుగు మందులపై ఉక్కుపాదం"నకిలీ విత్తన వ్యాపారం సజావుగా సాగిపోతునేవుంది. రైతులు నష్టపోతున్నారు. సంస్థాగతంగా, చట్టపరంగా చర్యలు చేపట్టాలి. మ్యానిపెస్టోలో ప్రకటించిన వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలి. ప్రధానంగా ఆత్మహత్యల నివారణకు, కౌలు దారులకు చట్టపరమైన రక్షణ కల్పించాలి. భూమాతలో ఈ రక్షణలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పనతో పాటు చట్టాలలో మార్పు చేయాలి. 65 సంవత్సరాలు దాటిన రైతులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.రైతు బీమా 18-59ని 18-70గా నిర్ణయిస్తూ మార్పు చేయాలి.జిల్లా స్థాయిలో అఖిల పక్ష సమావేశాలు ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర రైతాంగం కోరుకుంటున్నారు.

# గ్రామ కాంగ్రెస్ నాయకుడికి పితృ వియోగం

## - దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు తండ్రి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు వెంకులు (84) శుక్రవారం సాయంత్రం 7 గంటల సమయంలో ఆకస్మికంగా మృతి చెందారు. వెంకులు మృతి పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. శనివారం ఆయన పార్థివ దేహాన్ని టిపిసిసి సభ్యులుపైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, బోనకల్ సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు,మాజీ జడ్పిటిసి లు మోదుగు సుధీర్ బాబు, బానోతు కొండ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బిపి నాయక్,



కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య సైదా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, భూక్య భద్రు నాయక్, శివాలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, కనగాల నాని, ఆళ్ల నాగరాజు, యార్లగడ్డ కృష్ణయ్య, రాయల ప్రభావతి, తదితర ముఖ్య నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలి

## -పద్మనాయక వెలమ అసోసియేషన్ జిల్లా నాయకులు నరసింహారావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
వెలమ సామాజిక వర్గం ను అనుచిత వ్యాఖ్యలతో దూషించిన షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని పద్మనాయక వెలమ అసోసియేషన్ జిల్లా నాయకులు చెరువు నరసింహారావు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బాధ్యతయుతమైన పదవిలో ఉండి ఓ సామాజిక వర్గం ను అనుచితంగా దూషించినందుకు భర్తరఫ్ చేయాలని కోరారు. సామాజిక వర్గం కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ఈ ఘటన పై స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు. సామాజిక వర్గం మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన ఎమ్మెల్యే పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కమదన ప్రవీణ్,సాగి



రామారావు, పి వెంకటేశ్వరరావు,ఫిరోజ్,కిషన్ రావు,వెంకటేశ్వరరావు, అజయ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో యాప్ దే కీలక పాత్ర

## - ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం
## - ఇల్లు నిర్మించుకోవడానికి భూమి అందుబాటులో ఉందా లేదా
## - స్థలం లబ్ధిదారుడి పేరు మీద ఉందా కుటుంబ సభ్యుల పేరు మీద ఉందా

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని శనివారం మధ్యాహ్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఇందిరమ్మ ఇండ్లు సర్వే నిమిత్తం ప్రభుత్వం నిర్దేశించిన మొబైల్ యాప్ నందు దరఖాస్తుల విచారణకు శిక్షణ కార్యక్రమంయం.పి.డి.ఓ. యస్.కె.శిలార్ సాహెబ్, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ప్రభుత్వం అందించే ఇళ్ల కోసం లబ్ధిదారులను ఈ యాప్ ద్వారానే గుర్తిస్తారు లబ్ధిదారుల గుర్తింపు లో భాగంగా ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుదారుల ఇంటికి సర్వేయర్ వెళ్తారు యాప్ లో ఆయా వివరాలు నమోదు చేస్తారు పర్యవేక్షిస్తారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుడి వివరాలు సేకరణలో పారదర్శకంగా అతని వివరాలు గోప్యంగా ఉంచడం అత్యంత ముఖ్యమని ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు సర్వే నిమిత్తం ప్రభుత్వం నిర్దేశించిన మొబైల్ యాప్ నందు దరఖాస్తుల విచారణకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 40 గ్రామ గ్రామపంచాయతీలలో మొత్తం 1661 ఇండ్ల



దరఖాస్తులు వచ్చాయని దీనిలో ముఖ్యంగా నిరుపేదలు పూరి గుడిసెలు సొంత స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తు వివరాలు పకడ్బందీగా సేకరించి గోప్యంగా ఉంచాలని మొబైల్ వ్యాప్ లో ప్రతిదీ ఆన్లైన్ చేయాలని ఆయన తెలిపారు. కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ వ్యాప్ గురించి ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పి.వి రామకృష్ణ, ఎంపీఓ సూర్యనారాయణ, ఏపీఎం అలివేలు మంగ, ఏపీవో నరసింహారావు, ఐకెపి సీసీలు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కోనాయిగూడెం కార్యదర్శిగా దినేష్ కుమార్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని కోనాయిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా బైరం దినేష్కుమార్ రానున్నారు. ప్రస్తుతం ఎర్రుపాలెం మండలం లోని బీమవరం గ్రామపంచాయతీ కార్యదర్శి గా పని చేస్తున్నారు.కాగా కోనాయిగూడెం పంచాయతీ కార్యదర్శి గా బదిలీ వచ్చిన ప్రవీణ్ వివిధ కారణాల వలన కారేపల్లి మండలం కు బదిలీ అయ్యారు. ప్రస్తుతం కోరట్లగూడెం పంచాయతీ కార్యదర్శి రవి ఇంచార్జీ బాధ్యతలు చూస్తున్నారు. కాగా కోనాయిగూడెం పంచాయతీ కార్యదర్శి గా డిప్యూటేషన్ పై దినేష్ కుమార్ ను బదిలీ చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో ఈ పంచాయతీ కార్యదర్శిగా ఇంచార్జీ. బాధ్యతలు చేపట్టారు. పక్క గ్రామమైన ఆచార్లగూడెం కార్యదర్శిగా పని చేసి ఎర్రుపాలెం మండలం బదిలీ అయ్యారు.కోనాయిగూడెం కు వస్తున్న సందర్భంగా మాజీ సర్పంచ్ పెంటమళ్ళ పుల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకనాటి కన్నారెడ్డి,కొచ్చర్ల శ్రీనివాసరావు,కొమ్మినేని విజయబాబు,ఈ మాధవి హర్షం ప్రకటించారు.

# సీఎం కప్ పోటీలను ప్రారంభించిన.ఎంఈఓ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



సీఎం కప్ పోటీలను మండల విద్యాశాఖాధికారి బీ.చలప తిరావు శనివారం ప్రారంభించారు. మండలం లోని బోదులబండ, నేలకొండపల్లి, రాజేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పోటీలను ప్రారంభించారు.వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ పోటీలను నిర్వహించారు.మండల అధికారులు క్రీడాకారులతో కలిసి పోటీలో పాల్గొన్నారు. వారితో ఆటలు ఆడి ప్రోత్సాహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారుల ప్రతిభ ను వెలుగులోకి వచ్చేందుకు వేదిక గా నిలుస్తుందని అన్నారు.పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యంపీడీఓ యం.యర్రయ్య,మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ.పీఈటీలు, పీడీలు.ఆయా పాఠశాల ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ జె.మానిక్ రావు లు సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక యాప్ పై పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలం లోని ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారిని ఇంటింటా తిరిగి యాప్ లో నమోదు చేస్తారని పేర్కొన్నారు.ఈ నెల 20 లోపు ప్రక్రియ ను పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే క్షేత్ర స్థాయిలో సమగ్రంగా నిర్వహించాలని సూచించారు.ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ.ఆయా పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చర్ల ఏఓగా పదోన్నతి పై వెళుతున్న ఏఈఓ లావణ్యకు సన్మానం



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని కాకర్ల పరిధి వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఏఈవో ) విధులు నిర్వహిచి పదోన్నతి పై వెళ్లిన సిలివేరి లావణ్య ను స్థానిక రైతు వేదికలో సన్మానించారు. కాకర్ల లొ ఆమె 6సంవత్సరాలుగా విధులు నిర్వహించారు. టిఎస్పిఎస్సి నోటిఫికేషన్ ద్వారా పరీక్ష రాసి వ్యవసాయం అధికారి ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం లావణ్య చర్ల మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. పదోన్నతి పై వెళ్లిన ఆమెను మండల వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సహచర ఉద్యోగులు, గ్రామస్తులు లావణ్యను శాలువాలతో సత్కరించారు. లావణ్య నిజాయితీ,నిబద్ధతతొ బాధ్యతలు నిర్వహించారని, ఆమె ఉద్యోగంలొ ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.విధి నిర్వహణలో తనకు సహకరించిన కాకర్ల రైతులకు లావణ్య ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైట్ చైర్మన్ చీమల పాటి భిక్షం, మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్, యదలపల్లి వీరభద్రం, చావా వెంకట రామారావు, వందనపు సత్యనారాయణ, ఏఈఓ లు గోపికృష్ణ, గౌస్, విజయభాను, సరిత, పంచాయితీ కార్యదర్శి నాని బాబు, రైతులు పాల్గొన్నారు.

## బ్యాంబో క్లస్టర్ ఉత్పత్తులను సందర్శించిన జిఎం



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలోని వెదురు ఉత్పత్తుల కేంద్రం బ్యాంబో క్లస్టర్ ను శనివారం జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తిరుపతయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వెదురు వస్తువుల తయారీలో జరుగుతున్న పనులను ఆయన నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమల అభివృద్ధి పరంగా ఆయన పలు సలహాలు సూచనలు ఇచ్చారు. వ్యాపార విస్తరణ పై సభ్యులకు తగిన శిక్షణ ఎంతో అవసరమన్నారు. క్లస్టర్ పక్కనే ఉన్న ఎదురు మొక్కల నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐపిఓ పృథ్వి, క్లస్టర్ సభ్యులు బొర్రా సురేష్, మల్లెం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీ ఫార్మసీ విద్యార్థిని గాయిత్రితో యం యల్ ఏ జారే ఆదినారాయణ సెల్ఫీ



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–** మండల కేంద్రంలో స్త్రీ శక్తి భవనములో శనివారం జరిగిన డ్వాక్రా మహిళల సమావేశంలో పాల్గొన్న అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణతో సెల్ఫీలు దిగడానికి పలువురు మహిళలు ఉత్సాహంగా పోటీపడ్డారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అర్బన్ కాలనీకి చెందిన బి ఫార్మసీ పూర్తి చేసిన చెక్కా గాయత్రి తో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సెల్ఫీ దిగారు. ఆయనకి ఇష్టమైన విద్యా విభాగంలో చదువులలో ఉత్తీర్ణత సాధించే విద్యార్థులపై మక్కువ చూపించే ఎమ్మెల్యే జారే సెల్ఫీ తో పాటు విన్నత చదువులలో రాణించాలని గాయత్రీ ని ఆశీర్వదించటం అక్కడున్న మహిళలను ఆకట్టుకుంది.

## భజనమందిరంలో ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర షష్టి

### శ్రీ స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న కౌన్సిలర్ బండారి దంపతులు



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 35 వార్డ్‌లోని శ్రీ పాండురంగ భజన మందిరంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని ఉదయం పల్లకి సేవ నిర్వహించారు. తదనంతరం పుణ్య స్త్రీలచే పంచామృతాభిషేకం, గోపు రామకృష్ణ అనురాధ దంపతులచే వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగధర్ రూప బండారి దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తదనంతరం మహాఅన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సులోచన, రామచంద్రమూర్తి, ఓంప్రకాష్ పండిట్, రూప బండారి, జయశ్రీ, మహిళలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## పేటలో బిజెపి శ్రేణుల భారీ ర్యాలీ





**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఏర్పడి ఏడాది కాలం అవుతున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలమయ్యారని బిజెపి అశ్వారావుపేట నియోజకవర్గ కన్వీనర్ గొట్లిపుల్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్రకమిటి పిలుపు మేరకు శనివారం కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పరిపాలన మీద చార్జిసీటు విడుదల చేసి అనంతరం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో గొట్టిపుల్ల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 66 అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేసిందని గతంలో పరిపాలించిన కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి కూడా నడుస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రాంతంలోని రైతులకు, విద్యార్థులకు, యువతకు, నిరుద్యోగులకు, మహిళలకు, వృద్ధులకు ఎన్నికల ముందు అనేక రకాల హామీలు ప్రకటించి ప్రజలను మభ్యపెట్టి అధికారం సాధించుకుని, ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ధనిక ప్రాంతంగా ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ సగం అప్పులు చేసి పరిపాలిస్తే, ఇప్పుడున్న రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా అప్పుల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడిపిస్తుందని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు తోటే ప్రపంచ బ్యాంకుల వద్ద చేస్తున్న అప్పుల తోటే నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న మోసాన్ని అవగాహన లేని పరిపాలనను ప్రజల వద్దకు చేర్చే పనిలో భాగంగానే ఈరోజు బిజెపి పార్టీ ఛార్జ్ షీట్ రూపంలో ప్రజల వద్దకు వెళుతుందని అన్నారు. భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు బొంద పెడతారని అన్నారు. బిజెపి పార్టీని ప్రజల ఆదరిస్తున్నారని దానికి నిదర్శనం బిజెపి సభ్యత్వాలు అత్యధికంగా జరగటమే అని అన్నారు. దేశంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందాలి అంటే తెలంగాణలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ రావాలని దానికి ప్రజలు ఇప్పుడు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బండారు చంద్రశేఖర్, దమ్మపేట ఇంచార్జి ప్రశాంత్, ములకలపల్లి మండల అధ్యక్షుడు శంకర్, మద్దాల దేవి, జల్లిపల్లి అరవింద్, యశోద కళ్యాణ్, శ్రవణ్ కుమార్, మణికంఠ, సుబ్బారావు, అప్పారావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిహెచ్ ఎదురుగా బస్ షెల్టర్‌ను ప్రారంభించిన జిఎం షాలెంరాజు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలోని శ్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నిర్మించిన బస్సు షెల్టర్‌ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ప్రారంభించారు. కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి, కిష్టారం ఓసిలలో పనిచేయుచున్న కార్మికులు రామవరం, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నుండి డైలీ అప్ అండ్ డౌన్ రోడ్డు మార్గం ద్వారా బస్సులలో ప్రయాణం చేస్తున్నారని వారి కోసం ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్ శనివారం ప్రారంభించారు. ప్రతిరోజు ప్రయాణం చేస్తున్న వారి అవసర నిమిత్తము అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు రెస్ట్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్నారని అలాగే ఎండాకాలంలో కానీ వర్షాకాలంలో కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా నిర్మించిన బస్సుషెల్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ రామవరం, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటూ రోడ్డు మార్గం ద్వారా బస్సుల యందు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికుల నిమిత్తం ఈ బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఈ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, వారి బృందాన్ని అభినందించడం జరిగింది. ఉద్యోగులు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్నప్పుడు వర్షాకాలం, ఎండాకాలంలలో వారు బస్ వచ్చేవరకు అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు ఉండుటకు ఎటువంటి షెల్టర్ లేనందున ఉద్యోగస్తులు, చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పాత్రికేయ మిత్రుల ద్వారా తెలిసిన వెంటనే జిఎం సివిల్ అధికారులను శ్రీ ఇంక్లైన్ నందు బస్సు షెల్టర్ నిర్మించుటకు అనువైన స్థలమును గుర్తించి బస్సు షెల్టర్ ను నిర్మించవలసిందిగా ఆదేశించడం జరిగిందని అందుకు అనుగుణంగా సివిల్ అధికారులు శ్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఈ స్థలములో గుర్తించి త్వరితగతిన షెడ్ నిర్మాణమును పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే సింగరేణిలో కొత్తగూడెం ఏరియా అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఉద్యోగులందరూ జీరో యాక్సిడెంట్‌తో, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసి మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ప్రతినిధి గౌస్, అధికారుల సంఘం ప్రతినిధిగా కే.శేషశ్రీ, ఎస్ఓటు జిఎం జీవి.కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎన్.యోహన్, ఎం.వెంకటేశ్వరరావు, టి.సత్యనారాయణ, బి.మాధవ్, కరిముల్లా, ఎం.మురళి, వి.శ్రీనివాసరావు, అచ్యుతరామయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, మాతా శిశు ఆసుపత్రిలోని సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి – ఎస్ఐ రమాదేవి

**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) –** ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఈనెల 07 వ తేదీ నుండి 14 తారీఖు వరకు 2వ అదనపు జెఎఫ్ సిఎం కొత్తగూడెం కోర్టులో నిర్వహిస్తున్న "నేషనల్ లోక్ అదాలత్" ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రమాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడునని తెలియజేశారు. అదేవిధంగా యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగ తనం కేసులు, గుట్కా, పేకాట కేసులు, ఇతర రాజీ పడదగు కేసులు, మొదలైనవి ఈ నేషనల్ లోకదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని అన్నారు.దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ




ఆధార్ కార్డు తీసుకుని 2వ అదనపు జె ఎఫ్ సి ఎం కొత్తగూడెం కోర్టు కి హాజరు కావాలని తెలిపారు.

# ఐఎన్‌టియుసిని కష్టకాలంలో వదిలి వెళ్లిన వారికి యూనియన్‌కి ప్రవేశం లేదు

### జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఐఎన్‌టియుసిని కష్టకాలంలో వదిలేసి అధికారం కోసం వెళ్లిన వాళ్లు మళ్లీ యూనియన్ లో చేరడానికి ప్రయత్నిస్తున్నారని వారిని రానివ్వద్దు అని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి, ఐఎల్‌ఓ గవర్నింగ్ బాడీ సభ్యులు సత్యజీత్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ లో నారాయణగూడలోని ఐఎన్ టియుసి ఆఫీస్ లో ఐఎన్ టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్–ఐఎన్ టియుసి కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఐఎన్‌టియుసిని గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన సమయంలో కొందరి ఇంటి పార్టీ ప్రతినిధుల కోవర్ట్ పనుల వల్ల కొన్ని ఓట్ల తేడాతో ఓడిపోయామని. వచ్చే ఎన్నికల్లో 11 గాను 11 గెలిచేలా సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయత్వంలో ఇప్పటి నుండే కార్యాచరణ మొదలు పెట్టమన్నారు. ఎన్నికల్లో ప్రాతినిధ్య సంఘం గా అయినా తర్వాత అటు యాజమాన్యం, ఇటు ప్రభుత్వం తో సమన్వయం చేసుకుని అనేక హక్కులు సాధించమని. ముఖ్యంగా నూతన ఉద్యోగ కల్పన , నూతన బొగ్గు గనుల ప్రారంభం, డిపెండెంట్ ఉద్యోగుల వయో పరిమితి 35 నుండి 40 పెంచమని. నైని బొగ్గు గని ప్రారంభించమన్నారు. అంతే కాకుండా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు 5000 లాభాల బోనస్ ఇచ్చామని. అంతే కాకుండా త్వరలోనే కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్స్ మీద ఐటి మాఫీ వంటి వాటి అమలు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ఏరియాల సెంట్రల్ కమిటీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా రవీంద్ర భారతిలో రాష్ట్ర ఐఎన్టియుసి విస్తృత స్థాయి సమావేశంలో ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం మెడలు వంచైనా సరే ప్రతి కార్మికుని హక్కును సాధించే దిశగా ఐఎన్‌టియుసి పయనిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా అసంఘటిత కార్మికులకు యొక్క జీవన ప్రమాణాలకు అనుగుణంగా లివింగ్ వేజెస్ ఇవ్వాలని,కార్మిక హక్కులను సాధించడంలో ఐఎన్టీయూసీ ముందుంటుందని తెలిపారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఇంత అనుభవం ఉన్నటువంటి నాయకుడు ఐఎన్టీయూసీకి మాత్రమే ఉన్నారని మరి ఎక్కడ లేరని అది మన అందరికీ గర్వకారణమన్నారు. ఐఎన్టీయూసీ, కాంగ్రెస్ రాష్ట్రానికి మార్గదర్శకాలు అని తెలియజేస్తూ ఐఎన్టీయూసీ ఏ పిలుపునిచ్చిన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని తెలియజేశారు. ఐఎన్టీయూసీ సెక్రటేరియట్ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణికి కార్మికులకు ఇచ్చినటువంటి హామీలు ఏమైతే ఉన్నాయో అవి నెరవేర్చే విధంగా ముందుకు వెళ్తామని అదేవిధంగా యూనియన్ పటిష్ఠం కోసం నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కార్మికుడికి ఏ కష్టం వచ్చినా ముందు ఉంటుందన్నారు. ప్రతి సమస్య పరిష్కారం ఐఎన్టీయూసీ ద్వారా మాత్రమే జరుగుతుందన్న విషయం అందరికీ తెలుసునన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ నుండి సెంట్రల్ కౌన్సిల్ నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, ఎండి.రజాక్, రావి నాగేశ్వరరావు, బూటిక రాజేశ్వరరావు, జీదుల, రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య కోటి, బాలకృష్ణ, అన్ని ఏరియాలో సెంట్రల్ కౌన్సిల్ నాయకులు, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే పై అనర్హత వేటు వేయాలి..

### ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ పై అనార్హత వేటు వేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ఎర్రగుంట జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వెలమ కులస్తులు నిరసన, ధర్నా కార్యక్రమం చేశారు. అనంతరం షాద్నగర్ ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దేహశుద్ధి చేసి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాద్నగర్ ఎమ్మెల్యే తక్షణమే వెలమ సోదరులకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికార పార్టీ ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధులు వెంటనే వైఖరి తెలియజేయాలని, ఈ సంఘటన వెనుకాల ఎవరు ఉన్నా వదిలేది లేదని, భవిష్యత్తులో తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేముల హరీష్ పోల్కంపల్లి శ్రీనివాసరావు, మామిళ్ళపల్లి రామారావు, లక్ష్మణరావు, వద్ది వెంకటేష్, జూపల్లి కిరణ్, , మామిళ్ళపల్లి సుధీర్, బోయినపల్లి గోపీనాథ్, సన్నేపల్లి సుధాకర్, బోయినపల్లి అవినాష్, సురేష్, పలువురు నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీలకు ప్రతినెల 7వ తేదీలోపు జీతాలు చెల్లించాలి

### సెక్యూరిటీ జీఎంకు సిఐటియు వినతి

### సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. మధు డిమాండ్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు 7వ తేదీలోపు లోపు వేతనాలు చెల్లించాలని, జీతం చిట్టీలు ప్రతి నెల ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు సింగరేణి సెక్యూరిటీ జనరల్ మేనేజర్‌కి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఎస్సి కేస్ ప్రతినిధి బృందం వినతి పత్రం అందచేశారు. అనంతరం మధు మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 7వతేదీలోపు జీతాలు చెల్లించాలని, జీతం చిట్టీలు ఇవ్వాలని సింగరేణి జనరల్మేనేజర్ (పర్సనల్) ఆదేశాలు ఇప్పటికే ఇచ్చిఉన్నారన్నారు. కానీ ఈ ఆదేశాలు క్షేత్రస్థాయిలో ఎస్ అండ్ సిసి విభాగంలో పూర్తి స్థాయిలో అమలు కావడంలేదన్నారు. 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించడంలేదనీ, జీతం చిట్టీలు ఇవ్వడంలేదనీ, 8 ఏరియాలలో 11 మంది కాంట్రాక్టర్లు 7 వతేదీలోపు వేతనాలు చెల్లించలేదనీ తెలిపారు. 4 ఏరియాలలో మాత్రమె 7వ తేదీలోపు వేతనాలు చెల్లించారని అన్నారు. ఈ జాప్యంపై ఉన్నతాధికారులు జోక్యంచేసుకొని అన్ని ఏరియాలలో నవంబర్ నెల వేతనాలను డిశంబర్ 7 వతేదీలోపు చెల్లించేంచేలా మరియు జీతంబిట్టీలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది కాంట్రాక్టర్లు బిల్లుతో సంబదంలేకుండా వేశానాలు చెల్లిస్తున్నారనీ. వారు 7 నతేదీలోని వేతనాలు చెల్లిస్తున్నారనీ. మరికొంత మంది బిల్లులు వచ్చిన తరువాత చెల్లిస్తున్నానీ ఫలితంగా ఆలస్యం జరుగుతుందనీ తెలిపారు. ఈ బిల్లుల విషయంలో ముందుగానే ఆడిట్ అవ్వడం వల్ల కాంట్రాక్టర్లకు బిల్లులు సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని ఫలితంగా కార్మికులకు ముందుగానే జీతాలు వేస్తున్నారని తెలిపారు. కొన్ని చోట్ల బిల్లులు లేటుగా పెట్టడం వల్ల ,అధికారులు సకాలంలో సంతకాలు పెట్టక పోవడం వల్ల ఆలస్యంగా వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. డబ్బులు లేవనే పేరుతో బిల్లులు చెల్లించడంలేదనే ఫలితంగా బిల్లుతో సంబందంలేకుండా వేతనాలు చెల్లించిన వారుకూడా గతనెల బిల్లు రాక పోవడంతో తరువాతి నెల వేతనాలు ఆలస్యం చేస్తున్నారనీ అన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కావాలంటే బిల్లు వచ్చాక జీతాలు చెల్లించే పద్ధతి కాకుండా ముందు జీతాలు చెల్లించిన తరువాతనే బిల్లు పెట్టుకునే పద్దతిని పాటించాలన్నారు. ఉన్నతాధికారులు 7వ తేదీలోపు వేతనాల చెల్లింపు, జీతంచిట్టీల అమలును పర్యవేక్షణ చేయాలన్నారు. దీనిని అమలు చేయని వారిని బ్లాక్‌లిస్ట్లో పెట్టాలనీ కోరారు. ఇది యూనిట్ రేట్ టెండర్, కార్మికుల వేతనాలు అయినందున ముదస్తు ఆడిట్ ను రద్దుచేసి పోస్ట్ ఆడిట్ పద్ధతిని అమలు చేయాలనీ కోరారు. ఫలితంగా 3 నుండి 5 రోజుల ఆలస్యం తగ్గుతుందన్నారు. బిల్లు పెట్టిన వెంటనే ఎటువంటి ఆలస్యం లేకుండా 10వ తేదీ లోపు చెల్లింపులు చేయాలనీ ఫలితంగా ప్రతి నెల 7వ తారీకు లోపు జీతాలు కార్మికులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్మికుల కష్టాలు వారు పడుతున్న ఇబ్బందులు చాలీచాలని వేతనాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కార్మికులకు ప్రతినెల 7వ తారీకు లోపే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ పాల్గొన్నారు.

# బీసీ సంఘం నాయకుడు వట్టే జానయ్య యాదవ్‌పై హత్య యత్నం

### ఖండించిన జిల్లా బీసీ సంఘం నాయకులు గోళ్ల భవాని కృష్ణ యాదవ్



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** సూర్యాపేటలో బీసీ సంఘం నాయకుడు వట్టే జానయ్య యాదవ్ పైన హత్యాయత్నానికి కుట్ర పన్ని, బీహార్ నుండి అక్రమ ఆయుధాలు తెప్పించి హత్య చేయాలని ప్లాన్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా బీసీ సంఘం నాయకులు గోళ్ల భవాని కృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ కుట్ర వెనుక ఒక రెడ్డి లీడర్ ఉన్నారని సమాచారం అందుతున్నదన్నారు.బీసీ నాయకులు, బీసీ వర్గాలపై అగ్ర కులస్థుల దాడులను తక్షణమే ఆపాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజాన్ని వెనక్కి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి కుట్రల వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాగే వట్టే జానయ్య యాదవ్‌కు తక్షణ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఈ నెల 9 కుపాధిహామీ పథకం అమలుపై బహిరంగ చర్చావేదిక : ఏపీఓ సుధాకర్

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమలు పరచబడిన పనులన్నింటికి సంబంధించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రక్రియపై ఈ నెల 9వ తేదిన బహిరంగ చర్చావేదిక నిర్వహించనున్నట్లు ఎపిఓ సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 31 గ్రామపంచాయితీల్లో గత ఏడాది ఏప్రియల్–2023 నుండి ఈ ఏడాది మార్చి–2024 వరకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేసిన పనులకు సంబంధించిన తనిఖీ ప్రక్రియను గత 25 నుండి ఈ నెల 8వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయితీల్లో పూర్తి చేసుకున్న విషయంపై చర్చ నిర్వహించడం జరుగుతందన్నారు. ఈ నెల 9 న ఉపాధి హామీ పథకం కార్యాలయ ఆవరణలథోని స్త్రీ శక్తి భవనంలో ఉదయం 10–00 గంటలకు జరుపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ సస్పెన్షన్

### సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా పోలీసు ఉన్నతాధికారులు




**జులూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** జూలూరుపాడు పోలీస్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బానోతు రాణా ప్రతాప్ సస్పెండ్ అయ్యారు.గతంలో మహబూబబాద్ జిల్లా గూడూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగిన ఓ కేసులో డ్రైవర్ పేరును మార్చి మరొక డ్రైవర్ పేరును చేర్చి అవకతవకులకు పాల్పడినట్టు ఆ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన పోలీస్ యంత్రాంగం ఆ కేసులో ఎస్సై రాణా ప్రతాప్ అవినీతికి పాల్పడినట్లు తేలడంతో సస్పెన్డ్ చేస్తున్నట్లు జిల్లా పోలీస్ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జరిచేసారు.

## దమ్మపేటలో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట




**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) -** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమాన్ని దమ్మపేట మండలం గండుగులపల్లి, జగ్గారం గ్రామాలలో శనివారం నిర్వహించారు. దీనిలోభాగంగా విద్యుత్‌శాఖ జిల్లా ఎస్సీ మహేందర్ రైతుల విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం కొరకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించబడుతుందని అలాగే రైతులు తమ మోటార్ల వద్ద కెపాసిటర్లు ఉపయోగించడం ద్వారా ట్రాన్స్ఫార్మర్లపై ఉన్న అధిక లోడును తగ్గించవచ్చని, ఆటో ట్రాన్స్ఫార్మర్లు వాడవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, విద్యుత్‌శాఖ ఎస్సీ మహేందర్, పాల్వంచ డిఈ నందయ్య, అశ్వారావుపేట ఏడీఈ వెంకటరత్నం, ఏఈలు రమేష్‌బాబు, సాయికిరణ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అడ్డా అధ్యక్షుడిగా యాకూబ్ పాషా ఏకగ్రీవం



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) - చంద్రగొండ నుంచి కొత్తగూడెం వెళ్లే ప్యాసింజర్ ఆటో యూనియన్ అడ్డా అధ్యక్షుడిగా షేక్ యాకూబ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ నాయకుల సమావేశంలో నూతన కమిటీని జిల్లా సహాయక కార్యదర్శి షాకీర్, ఆ సంఘం బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాకూబ్‌పాషా, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ యాకుబ్‌పాషా, క్యాషియర్‌గా షేక్ చోటు, ప్రధాన కార్యదర్శిగా కె.నాగరాజు సహాయ కార్యదర్శులుగా జి.లక్ష్మీనారాయణ, ఖలీల్, గౌరవ అధ్యక్షులుగా జి.రాధాకృష్ణ, అడ్డ ఆర్గనైజర్స్‌గా బి.విజయ్, షేక్ ఆశిక్, ఎన్నికయ్యారు.

## రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన ఆర్డీవో మధు





**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) -** మండల పరిధిలోని తుంగారం గ్రామపంచాయతీ జర్పుల తండా గ్రామంలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి పనులను కొత్తగూడెం ఆర్డిఓ మధు పరిశీలించారు. కొంతకాలంగా గ్రామానికి చెందిన కొంతమంది ఇంటి నిర్వాసితులు బ్రిడ్జి నిర్మాణం వల్ల ఇల్లు కోల్పోతున్నామని. తమకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం సరిపోదని పనులను అడ్డుకోవడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. మరల ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పనులు మరల పునః ప్రారంభమయ్యాయి. శనివారం ఆర్డిఓ బ్రిడ్జి పనులను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. నష్టపరిహారం విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులకు న్యాయం చేస్తామన్నారు. అలాగే రెవిన్యూ కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్ లైన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తప్పులు తడాఖా లేకుండా సమగ్ర సర్వేను ఆన్ లైన్ లో పగడ్బందీగా పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ బి సంధ్యారాణి, డిప్యూటీ తహాశీల్దార్ ఎల్ ప్రసన్న, రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ ఎస్.కె అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యర్థ పదార్థాల వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన కలిగించాలి

### డీఈవో వెంకట్వేర చారి..

### వెస్ట్ అండ్ హెల్త్ పై ప్రదర్శన.. సింగరేణి విద్యాకార్యదర్శి శ్రీనివాస్






**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** వ్యర్థపదార్థాల వల్ల పర్యావరణానికి విఘాతం ఏర్పడుతుందని దీన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో విద్యార్థులకుచిన్నతనం నుంచే అవగాహన కలిగించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటేశ్వర చారి, సింగరేణి కాలరీస్ విద్యాశాఖ కార్యదర్శి జి. శ్రీనివాస్ అన్నారు. శనివారం కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో వెస్ట్ఇండ్ హెల్త్ పై ఎగ్జిబిషన్ జరిగింది. నేషనల్ గ్రీన్కార్ప్స్ (ఎన్జీసీ) పాఠశాలలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి.మొత్తం 60 పాఠశాలల ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి విదాయ కార్యదర్శి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పనికి రాని వస్తువుల పేరుతో గుట్టలు గుట్టలుగా ఏర్పడి పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడుతుందని, ఫలితంగా వాతావరణలో మార్పులు చోటుచేసుకు 0టున్నాయని తెలిపారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటేశ్వరచారి హాజరై విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎస్.చలపతిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ఎగ్జిబిషన్ జరిగింది. రాష్ట్ర పరిశీలకులుగా ఎం. రాజశేఖర్ (ఎన్సీసీ) హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు డీఈవో నగదు బహుమతులు అందచేశారు.ప్రథమ బహుమతి. కేజీబీవీ పాల్వంచ విద్యార్థులు ఈక్షేత, హర్షిత (9వ తరగతి) లకు దక్కింది. ద్వితీయ బహుమతి.. సింగరేణి ఉన్నత పాఠశాల కొత్తగూడెం విద్యార్థులు ఎండి. ఆలీయా థబ్సాం. జి. ప్రగ్నకు దక్కింది.తృతీయ బహుమతి.. జిల్లా పరిషత్ కొమ్ముగూడెం విద్యార్థులు ఎండి. రెహమాన్, ఆర్. సత్యచార్వితకు లభించింది. కన్సులేషన్ బహుమతులు జిల్లా పరిషత్ హైస్కూల్ హేమచంద్రాపురం, జిల్లా పరిషత్ హైస్కూల్ మణుగూరు, జీహెచ్ఎస్ ఇల్లెందు (ఎంఆర్)కు దక్కాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైనాన్స్ ఆఫీసర్ (ఎస్ఎస్ఎ) శ్రీనివాస్, ఎన్ జోసీజిల్లా కో ఆర్డినేటరు బి. సంపత్కుమార్, సింగరేణి విద్యా విభాగం జాయింట్ సెక్రటరీ కే. సునీల్ కుమార్, పాఠశాల హెచ్ఎం ఎ. సాయినుజాత, న్యాయ నిర్ణేతలుగా అధ్యపకులు నాగేశ్వరరావు, పవనకుమార్ హాజరయ్యారు.

## డ్వాక్రా మహిళలకు ఇందిరా మహిళాశక్తి యూనిట్లు





ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) -** దమ్మపేట మండలంలో ప్రజా విజయోత్సవాలలో భాగంగా డ్వాక్రా మహిళలకు ఇందిరా మహిళా శక్తి యూనిట్లను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించి డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసినటువంటి 37 లక్షలతో పట్వారిగూడెం. మల్కారం, గుత్తావారిగూడెం, దమ్మపేట, మందలపల్లి, అకినేపల్లి, ప్రకాష్ నగర్ కాలనీ, వడ్లగూడెం, గట్టుగూడెం, నాచారం, నాగుపల్లి గ్రామాలలో స్వయం సహాయక సంఘాలకు మంజూరైనటువంటి కిరాణా ఫ్యాన్సీ, షాపులు చికెన్ సెంటర్లు, పెరటికోళ్ల పెంపకం, మసాలాలు, పచ్చళ్ళ తయారీ, కాంక్రీట్ మిల్లర్, మొబైల్‌షాప్, టిఫిన్‌సెంటర్, తదితర యూనిట్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని ప్రభుత్వం నిర్దేశించినటువంటి రుణాలను సక్రమంగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణిశ్రీనివాస్, అధికారులు, జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగ ఏసుమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డ్వాక్రామహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం





### ఏడాది కాలంలో ప్రజలకు చేసిన వాగ్దానాలను ఎండగడుతూ బిజెపి బైక్ ర్యాలీ

**ఇల్లందు, సూర్య (మెజర్‌న్యూస్) -** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజలను మోసం చేసిందని, ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ వైపల్యాలను ఎండగడుతూ, భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇల్లెందు నియోజకవర్గ కేంద్రంలో పార్టి శ్రేణుల బైక్‌ర్యాలీని శనివారం నిర్వహించారు. ఈ ర్యాలీ గోవిందసెంటర్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు కొనసాగించి తిరిగి పాత బస్టాండ్ చేరుకున్నారు. అనంతరం ర్యాలీ నిర్దేశించి భాజపా జిల్లా పార్టీ మాజీ కన్వీనర్ నాళ్ల సోమ సుందర్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాలగాని గోపికృష్ణలు మాట్లాడుతూ అనేక శుష్క వాగ్దాలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను వంచించిందని, యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మొండిచేయి చూపిందన్నారు. రైతులకు రుణమాఫీ చేయక రైతులు ప్రభుత్వాధికారుల చుట్టూ తిరుగుతున్నారని వారన్నారు. అయితే కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిదులు దారిమళ్లించి పక్కాగృహాలు నిర్మించకుండా, నిరుపేదలకు నిలువనీడ లేకుండా చేసిందనీ ఆరోపించారు. అంతేగాక రైతులను మోసగించిన ప్రభుత్వానికి రైతుపండగ చేసే అర్హత లేదని, ఇల్లెందు నియోజకవర్గాన్ని సస్యశామలం చేసే సీతారామ ప్రాజెక్టును దారి మళ్లించి నియోజకవర్గ రైతాంగానికి తీరనిఅన్యాయం చేసిందని దుయ్యబట్టారు. రైతుబందు సంవత్సర కాలంగా అమలు చేయలేక చతికిల పడిన ప్రభుత్వం రైతుపండగలతో ధగా చేసిందని, గారడీ మాటలతో కాలం వెల్లదీస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని బి.జే.పి. తరఫున ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఈ ర్యాలీలో పట్టణ కన్వనర్ మురళీకృష్ణ, రజత్ కోరి, పవన్, శివం, సంతు సందీప్, శివకుమార్ ఖండేల్ వాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంపనులు వెంటనే చేపట్టాలి

**కమ్యూనిటీ హాలు పనులను కలెక్టర్ స్వయానా పరిశీలించాలి..**

**సంబంధిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి...**

**కమ్యూనిటీహాల్ దళితులకు ఉపయోగపడేలాగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి..**

**దళిత సంఘాల నాయకులు ..**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన దళితుల తలరాతలు మారడం లేదని భద్రాద్రి కొత్తగూడెం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు అన్నారు. భద్రాచలం పట్టణం అయ్యప్ప కాలనీ యందు ముఖ్య కార్యకర్తల సమావేశంలో అల్లాడి పౌలు రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సి కమ్యూనిటీ హాలు నిర్మాణం కొరకు గత ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే సున్నం రాజయ్య చో రవతతో 42 లక్షల రూపాయలు మంజూరి చేయడం జరిగిందన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు సకాలంలోపూర్తి చేయుటకు ఓ కాంట్రాక్ట్ ఒప్పంద కూర్చున్నాడు. కానీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు సకాలంలో పూర్తి అవుతే దళితుల పెండ్లిలు, ఫంక్షన్లు నిరుపేదలకు ఉపయోగంగా ఉంటుందని ఎదురుచూస్తున్న దళితులు నిరాశకు గురైనారు.. మొదట కొంత నిర్మాణం జరిగిన అ నిర్మాణపనులు అంతా నాణ్యత లేకుండా మట్టితోనే నిర్మాణం జరిగిందని దళితులు వాపోతున్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయవలసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలెనే నిర్మాణం ఆగిపోయిందని కనుక వెంటనే నాణ్యతతో కూడిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలని దళితులు కోరుతున్నారు.. కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగితే భద్రాచలం పట్టణంలోఉన్న 59 షెడ్యూల్డ్ కులాలవారికి ఉపయోగపడుతుందని, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టి దళితులకు ఉపయోగపడేలా చూడాలని, దళిత సంఘ నాయకులు కోరుతున్నారు. కమ్యూనిటీ హాలు నిర్మాణ%శీ% కొరకు ఒప్పందం కుదుర్చుకున్న కాంట్రాక్టుల మీద చర్యలు తీసుకోకపోతే మాల మహానాడు నుంచి నిరాహార దీక్షలుచే పెడతామని, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ స్వయానా పరిశీలించి కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని, వెంటనే కమ్యూనిటీ హాల్ పూర్తి చేయించి 59 షెడ్యూల్డ్ ఉపకులాల వారికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని దళిత సంఘ నాయకులు కోరుతున్నారు..ఈ కార్యక్రమంలో కుసుమంచి సాత్విక్ బర్ల రామకృష్ణ శాంతి రాజు శాంతిరాజు దేగల వంశి దేగల పద్మారావు తదితరులు పాల్గొన్నారు ఓ కాంట్రాక్టర్ కు ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచిపోయిన నిర్మాణం పూర్తి చేయకపోవడం చాలా బాధాకరమన్నారు.. కమ్యూనిటీహాల్ పూర్తి అవుతే దళితులు పెండ్లిలు, ఫంక్షన్లు జరుపుకోవడానికి కమ్యూనిటీ హాలు ఉపయోగకరంగా ఉంటుందని సంతోషించారు కానీ నేటి వరకు పూర్తి చేయకపోవడంతో దళితులు ఇబ్బందులు పడుతున్నారు.. మొదలుపెట్టి నాలుగేళ్ళు అయిన ఇప్పటికి అది గట్టి లేదు దీని మీద జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని కాంట్రాక్టుల మీద చర్యలు తీసుకోకపోతే మాల మహానాడు నుంచి నిరాహార దీక్షలు చేపడతామని దళిత సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవి రావు, కుసుమంచి సాత్విక్, బర్ల రామకృష్ణ, శాంతిరాజు, దేగల వంశి, దేగల పద్మారావు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం స్పందించకపోతే “ఆమరణ” దీక్షకు సైతం సిద్ధం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య**




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా “కలెక్టరేట్” వద్ద “సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం” ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి “రిలే నిరసన” దీక్ష శనివారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య దీక్షా శిబిరానికి వచ్చి అందరికీ దిశా నిర్దేశం చేసారు. ముఖ్యమంత్రి గత సంవత్సరం తాము నిర్వహించినటువంటి దీక్షా శిబిరానికి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే మిమ్మల్ని “సచివాలయానికి” పిలిచి “రెగ్యులర్” చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికి సంవత్సరం దాటుతున్న ఎటువంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమని ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తమ ప్రధానమైన డిమాండ్ సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని, అప్పటివరకు తక్షణమే “కనీస వేతనం” అమలు చేయాలన్నారు..''రీ ఎంగేజ్” విధానాన్ని తీసివేయాలి. మరణించిన ఉద్యోగులకు ఎక్స్గ్రేషియా రూ 20 లక్షలు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో 6,7,8,9 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని, 9వ తేదీ వరకు ప్రభుత్వం స్పందించని ఎడల 10వ తేదీ నుంచి “నిరవధిక” సమ్మెకు వెళ్తున్నామని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే “ఆమరణ” దీక్షకు సైతం సమగ్ర శిక్ష ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోహన్, ప్రధాన కార్యదర్శి చందు బట్టు, కోశాధికారి కిషన్, నాయకులు సురేష్, సిద్దు, శ్రీరామ్ జయ బాబు, పద్మ, పార్వతి, శైలజ, నాగమణి, అర్జున్ పాల్గొన్నారు.

# ఉద్యమకారులు, ముఖ్యఅనుచరుల కుటుంబాలను పరామర్శించిన జలగం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు జలగం వెంకట్రావు శనివారం పాల్వంచలో పర్యటించారు. ఈ సందర్భంగా పాల్వంచలో వివిధ కారణాల చేత మరణించిన జలగం ముఖ్య అనుచరులు తెలంగాణ ఉద్యమకారులు అయిన ముద్దంగుల శ్రీనివాస్, పొదిలి సూరిబాబు, ఎడెల్లి శ్రీనివాస్, సయ్యద్ జకీఉల్లాహ్ ల కుటుంబాలను, పర్యటన మార్గంలో అనుకోకుండా కనిపించిన తన అనుచరుడు ఆరిఫ్ లను పరామర్శించారు. వారి మరణం తనకు తీరని లోటని, అన్ని సందర్భాల్లో వెన్నుదన్నుగా ఉన్న ఉద్యమకారులైనటువంటి తన అనుచరులను కోల్పోవడం చాలా బాధాకరమని వారి కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని ఏ అవసరమున్న తనను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలగం ముఖ్య అనుచరులు టి.యు.ఎఫ్. యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్, టి.యు.ఎఫ్. జిల్లా అధ్యక్షులు మంజూర్ అలి, స్వేరో జిల్లా అధ్యక్షులు కేసరి రవీందర్, టియుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్, శ్రీపాదస్ సత్యనారాయణ, చెన్నమల్లు, బొల్లం భాస్కర్, సయ్యద్ యాకూబ్ అలి, సూరత్ మురళి, సయ్యద్ సమీ, అప్పలనాయుడు, గుగులోత్ దుర్గాప్రసాద్, కల్లోజి నాగరాజు, సురేష్ నాయక్, మురళీకృష్ణ, మౌలాలి, రాజ్ కుమార్, కొండపల్లి సీతారామయ్య, హసీబ్, సంపత్ కుమార్, బిల్లా సృజిత్, వీరభద్రం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్యే పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వెలమ సంఘం కులస్తులు**




**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) –** గౌరవప్రదమైన రాజ్యాంగ పదవిలో ఉన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వెలమ కులస్తులను అగౌర పరిచేల మాట్లాడడమే కాకుండా శాంతిభద్రతలకు విగాథం కలిగించే విధంగా వ్యవహరించిన ఎమ్మెల్యే శంకరయ్య పై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం రాత్రి చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో మండల పద్మనాయక వెలమ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గౌరవప్రదమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి ఒక కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడటమే కాకుండా రాష్ట్రంలో శాంతిభద్రతలను విఘాతం కలిగించేలా ఉన్నాయన్నారు. ఒక ఎమ్మెల్యే హెూదాలో ఉండి అతను మాట్లాడిన మాటలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగాన్ని హెూదాని కించపరిచిన అతనిపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే ఎమ్మెల్యే పదవి నుంచి అతన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం నాయకులు జిల్లెల రాము, మునగాల వెంకటేశ్వరరావు, యమ్మనేని కోటేశ్వరరావు, వద్ది నవీన్, వేముల నరేష్, రావు వాసు, చారగుంట్ల మధు, బోయినపల్లి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిందని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా పాలన వి జ య ో ా త్ స వా ల న ు పురస్కరించుకొని శ్రీ సాయి బాలాజీ మండల మహిళా సమైక్య స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ. 2.30 కోట్ల విలువగల చెక్కులను అందజేశారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అన్నపురెడ్డిపల్లి, రాజాపురం, ఊటుపల్లి, పెద్దిరెడ్డిగూడెం, పంచాయతీ గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలకు 10 లక్షల వ్యయంతో మంజూరైన పలు యూనిట్లను ప్రారంభించారు. మహిళా సంఘాలు మంజూరైన యూనిట్లతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఇన్చార్జి ఏపిఎం సంతోష్, కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, వేముల రమణ, నేరెళ్ల లాలయ్య, భీమిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ గఫార్, కార్యకర్తలు, అభిమానులు, పివిఆర్ యూత్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ టోర్నీ పవర్ లిఫ్టింగ్ స్టేట్ కాంపిటీషన్‌కి ఎంపికైన గోగ్గలి లక్ష్మీ ప్రణయ్

**అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** కరకగూడెం మండలానికి చెందిన గోగ్గలి లక్ష్మీ ప్రణయ్ నవంబర్ 30 వ తేదీన హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ ట్రైల్ విభాగంలో రెండో స్థానం లో నిలిచి సిల్వర్ మెడల్ దక్కించుకొని స్టేట్ పోటీలకు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్‌లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం లక్ష్మీ ప్రణయ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యర్ర సురేష్ జలగం కృష్ణ గొగ్గలి రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి- ఏఐటీయూసీ



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** పాఠశాలలో వంట చేస్తున్న కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్స్ తక్షణం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెన్నపల్లి విజయ లక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన ఉమ్మడి కొత్తగూడెం మండల మిడ్డే మిల్ వర్కర్స్ యూనియన్ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ నెల జీతం రూ 3 వేలు తో పొద్దున్న వచ్చి సాయంత్రం వరకు విద్యార్థులకు వంట చేసి వడ్డిస్తున్న కార్మికులకు ప్రభుత్వం జీతాలు ఇవ్వక పోవటం వలన కుటుంబ పోషణ లో ఇబ్బందులు పాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలో భాగంగా నెల గౌరవ వేతనం రూ 10 వేలు ఇస్తామన్న హామీని అమలు చెయ్యాలన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల సందర్భాగం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టి వంట కార్మికుల ఆకలి కేక లు సీఎం కు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు ప్రభావతి, మంగ, లక్ష్మి, నర్సమ్మ, రమ, తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో ఐఎన్టీయూసీని అవహేళన చేసిన నాయకులను నమ్మొద్దు

### మళ్లీ వారిని యూనియన్ చేర్చుకో వద్దు

### యూనియన్ కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో పలువురి సూచనలు

### హాజరైన కేంద్ర కమిటీ కార్యదర్శి మహమ్మద్ ఖాజా గౌస్ మోహినుద్దీన్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ, ఐఎన్ టియుసి కష్టకాలంలో ఉన్న కొద్ది మందిని అవహేళన చేసిన నాయకులను పార్టీ దరిదాపులోకి రాకుండా చూడాలని ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడినట్లు యూనియన్ సెంట్రల్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ ఖాజా గౌస్ మొహినుద్దీన్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ నారాయణగూడ లోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో సెక్రెటరీ జనరల్ జలక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన తాండూర్ కోల్ మైన్స్ లేబర్ యూనియన్ వర్కింగ్ కమిటీ సమావేశంలో జరిగిందని, సమావేశంలో పలువురు యూనియన్ నాయకులు మాట్లాడారన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఐఎన్ టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఐఎల్ఓ గవర్నమెంట్ బడి సభ్యులు సత్యజిత్ రెడ్డి తో పాటు సింగరేణిలోని అన్ని ఏరియాల నాయకుల తోపాటు తాను కూడా మాట్లాడానని తెలిపారు. వచ్చే కార్మిక సంఘ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ 11 ఏరియాల్లో, 11 గెలిచే విధంగా జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్యాచరణ మొదలుపెట్టినట్లు ఖాజా తెలిపారు. ఎన్నికల్లో ప్రాతినిధ్య సంఘంగా అయినా తర్వాత అటు యజమాన్యం ఇటు ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని అనేక హక్కులు సాధించగలిగామని, నూతన బొగ్గు గనుల ప్రారంభం కోసం, అదేవిధంగా డిపాండెంట్ ఉద్యోగుల వయో పరిమితిని 35 సంవత్సరాల నుండి 40 కి పెంచమని, నైని బొగ్గు గనులను ప్రారంభించామని, అంతేకాకుండా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు రూ. 5000 లాభాల బోనస్ ఇచ్చామని, అంతేకాకుండా కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

## వృద్ధాశ్రమాన్నిపరిశీలించిన డిడబ్ల్యుఓ అధికారి లెనినా

**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) -** మండల పరిధిలో మంచి కంటి నగర్లో ఉన్నటువంటి హరిఫా రోషిని వృధా ఆశ్రమాన్ని డిడబ్ల్యుఓ ఆఫీసర్ స్వర్ణలత లెనినా సందర్శించినారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులతో మాట్లాడి వారికి ఆరోగ్యం, ఆశ్రమంలో వారికి అన్ని రకాలుగా సౌకర్యాలు అందుతున్నాయా అని తెలుసుకున్నారు. వృద్ధులు ఆమెతో మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు లేవని, సొంత కుటుంబంలో ఉన్న విధంగానే అన్ని రకాలుగా మాకు ఆశ్రమ నిర్వాహకురాలు హరిఫా అందిస్తున్నారని అంతేకాకుండా మేమంతా చాలా సంతోషంగా ఉన్నామంటూ ముచ్చటించారు. ఈ వయసులో మాకు చాలా మనశ్శాంతిగా ఉంటున్నాము అంటే వారు మాకు అందించే సకల సౌకర్యాలు కల్పిస్తూ సహకరిస్తున్నారన్నారు.చాలా ప్రశాంతంగా వృద్ధాప్యంలో గడపగలుగుతున్నామన్నారు. ఇటువంటి అవకాశాన్ని ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కలిగించడం చాలా సంతోషకరంగా ఉందని అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ గౌడ్‌పాషా, వరప్రసాద్, ఆశ్రమ నిర్వాహకులు మహరాజ్ పాల్గొన్నారు.



## విద్యార్థి యువజన సంఘ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

### కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్‌కు ఘన నివాళి

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) –** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో షెడ్యూల్ క్యాష్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ హాస్టల్లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట శివశంకర్ మాట్లాడుతూ భారత దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పడ్డ అవమానాలు ఆయన పడ్డ చీదరింపులు అంబేద్కర్ పడ్డ అవమానాలు భారత దేశంలో ఇంకెవరూ పడకూడదని ఎంతో కసిగా భారతదేశాన్ని అభివృద్ధి చేసేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. భారతదేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లడానికి రాత్రి, పగలు కష్టపడి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా మనందరికీ ఒక గొప్ప రాజ్యాంగాన్ని రచించి భారతదేశం అభివృద్ధికి, ప్రతి మానవుడికి సమస్త జీవకోటికి అనేక హక్కులు అవకాశాలు పొందుపరిచి అందచేశారన్నారు. తడాక్టర్ భీమ్రావు అంబేద్కర్ కృషి ఎంతో ఉందని ఆయన జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఆయన పడ్డ కష్టాలను, అవమానాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు అంతా బాగా చదువుకొని ఆ మహానుభావుడు అడుగుజాడల్లో సమసమాజ నిర్మాణ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తదనంతరం విద్యార్థులంతా ర్యాలీగా బయలుదేరి స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం దగ్గర కొవ్వొత్తుల ప్రదర్శన చేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళు లు అర్పించారు.



## జిల్లా ప్రజాపరిషత్ నూతన సిఈఓగా బి.నాగలక్ష్మి

**కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) -** జిల్లా ప్రజా పరిషత్ నూతన ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) గా బి.నాగలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా తెలంగాణ పంచాయితీరాజ్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టి-పిఆర్ఈఎస్ఎ) చైర్మన్ కె.ధన్‌సింగ్, తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.జామలారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సీఈఓని శనివారం కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.



## ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శిగా సైదుబాబు

**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) –** ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా మెట్టల సైదుబాబును ఓబిసి డిపార్ట్మెంట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు నియమించారు. ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా కార్యదర్శి సైదుబాబు మాట్లాడుతూ తనను నియమించిన జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావుకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, అలాగే జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు నూత శ్రీకాంత్, టీపిసిసి సభ్యులు నాగ సీతారాములుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టాసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, బాగం మోహన్ రావు, ఎంపీటీసీ భద్రం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రామ్ లక్ష్మణ్, సేవాదళ్ అధ్యక్షులు పురేటి నరేష్, బైరు సాంబయ్య, చెవుల శీను, చిమట నాగేశ్వరరావు, కిన్నెర వెంకన్న, బూరుగు ప్రసాద్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యార్థులు చిన్ననాటి నుండే కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలి : కలెక్టర్ జితేష్ వి పాటిల్





**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నందున 10వ తరగతి వరకు చదివి పై చదువులు చదవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలతో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం కృష్ణ సాగర్ లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు పదో తరగతి వరకు చదివి ఇంటర్ చదవకుండా పాలిటెక్నిక్ కోర్సు చేయడానికి సరియైన పాలిటెక్నిక్ మన జిల్లాలో లేనందున పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషివలన ఇక్కడ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయిందని, కానీ ప్రస్తుతం ఈ కళాశాల మణుగూరులో నడుస్తుందని, ఇక్కడ కళాశాల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ భూమి 10 ఎకరాల అవసరం ఉన్నందున రెవెన్యూ వారితో సర్వే చేయించగా 10 ఎకరాల స్థలం ఒక దగ్గర దొరకలేదని అందువలన కళాశాల నిర్మాణానికి జాప్యం జరిగిందని, ప్రస్తుతం గురుకులం కళాశాల దగ్గర ఉన్న సిబ్బంది నివాసగృహాలు పురాతనమై కూలిపోయే స్థితిలో ఉన్నందున వాటిని పూర్తిస్థాయిలో కూలగొట్టి సిబ్బంది క్వార్టర్స్ ను వేరే దగ్గర నిర్మాణం చేపట్టి ఇక్కడ ఉన్న పది ఎకరాల ప్రభుత్వ భూమిలో అన్ని రకాల సౌకర్యాలతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు అతి త్వరలో చేపట్టి నిర్మాణం పూర్తి కాగానే మణుగూరులో ఉన్న కళాశాలను ఇక్కడ షిఫ్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం గురుకుల కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారము అందుతున్నది లేనిది తెలుసుకున్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఎక్కువగా మక్కువ చూపుతున్నందున విద్యార్థుల యొక్క ఆట తీరును గమనించి అన్ని రకాల క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలను అందజేస్తానని, విద్యార్థులు ఇష్టమైన క్రీడలలో పాల్గొని రాష్ట్రస్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించి కళాశాలకు మరియు జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ ముని నాయక్ , పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

**ఈ నెల 13న చలో అసెంబ్లీ తరలిరండి**

**ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం కొత్తగూడెంలో జరిగిన ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నాయకులు పాల్గొని మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి సింగరేణిలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఇప్పటికే అనేక సంవత్సరాలుగా అనేక పోరాటాలు సమ్మెలు నిర్వహించామన్నారు. కానీ గత ప్రభుత్వ కాలంలో ఒక్క పైసావేతనం కాంట్రాక్ట్ కార్మికులకు పెంచలేదని, గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని అధికారంలోకి రాగానే నెల రోజుల్లో అమలు చేస్తామని హామీ కూడా ఇచ్చిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటికీనీ వేతనాలు పెంచలేదని, లాభాల్లో మాత్రం 5, వేల రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చి అల్ప సంతోషాన్ని ఇచ్చిందని ఎద్దేవా చేశారు. సింగరేణిలో 30 సంవత్సరాలకు పైగా సింగరేణి, 47 వేబ్రిడ్జిల వద్ద 1755 మంది పనిచేస్తున్న బొగ్గు లారీ, లోడింగ్, అన్లోడింగ్, కార్మికులు నర్సరీ సులబ్ లాంటి ఎన్నో విభాగాల కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తించడంలేదన్నారు. వారిని సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులుగా యాజమాన్యం గుర్తించడంలేదని, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జోక్యం చేసుకొని ఈ కార్మికులకు కనీస వేతనాలు సీఎం పిఎఫ్ తదితర చట్టబద్ధ హక్కులు అమలయ్యే విధంగా చూడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకసార్లు టియుసిఐ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య నేతృత్వంలో ప్రభుత్వానికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు అనేకసార్లు వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశామన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు పెంచుతామని అంటున్నారే తప్ప ఇంతవరకు వేతనాలు పెంచే చర్యలు మాత్రం చేపట్టడంలేదని, మరొకసారి సింగరేణి కాంటక్ట్ కార్మికులకు అండగా టియుసిఐ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా నవంబర్ 24 నుంచి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యేలకు స్థానిక అధికారులకు స్థానిక జనరల్ మేనేజర్లకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమాలు నిర్వహించామని, వేతనాలు పెంచాలని కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 13న అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్న సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు హాజరై తమ వేతనాలు పెంచుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు, చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం, పిఎస్‌సిడబ్ల్యుయు రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె.యాకూబ్ షావలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబోయిన సతీష్, రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రశేఖర్, శరత్, వెంకన్న, కోయ్యడ శంకర్, మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, ఎర్రల సారయ్య, పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వ ధ్యేయం




**మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకే డ్వాక్రా రుణాలు**

**ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరు**

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగ మండల పరిధిలోని తాళ్ల గోమ్మూరు రైతు వేదికలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రుణాలు తక్కువ వడ్డీ కి అందిస్తున్నాయని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల లో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ విజయవంతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు అలాగే రైతులకు ఇప్పటికే 20 వేల కోట్ల రుణమాఫీ తో పాటు వచ్చే సంక్రాంతి తర్వాత రెండు లక్షలు ఆపై ఉన్న మిగిలిన రైతులకు కూడా రుణమాఫీ చేసి తీరుతామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరను బోనస్ గా రైతులు ఖాతాలలో ధాన్యం అమ్మిన వెంటనే రెండు రోజులలో తమ చేస్తున్నామని రైతులు ఆనందంగా ఉన్నారని వారితోపాటు అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిందని ప్రజా పాలన పూర్తయి ఏడాది లోపే ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవానికి అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మొదటి దఫలో ప్రతి నియోజకవర్గానికి 3500 కేటాయించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు సొంత ఇంటి కల నెరవేర్చే బాధ్యత తాను తీసుకుంటానని దళారుల మాట నమ్మొద్దని అన్నారు ఎవరైనా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తే వారిని నా దృష్టికి తీసుకురావాలని వారిపై కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఎయినా వెనకాడబోనని హెచ్చరించారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో అధికారులు జాప్యం చేయొద్దని అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని ప్రతి కార్యకర్త సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు చేరల కృషి చేయాలని కోరారు . సంక్రాంతి తర్వాత రైతుబంధు రైతులు ఖాతాలో జమ చేస్తామని అన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు చిన్నచిన్న యూనిట్లు పెట్టుకొని స్వయం ఉపాధి తో అభివృద్ధి చెందేందుకు ఎక్కువ మొత్తంలో రుణాలు ఇప్పించి న సిసి లను, గ్రామ వివో ఏ ల ను సన్మానించారు .అనంతరంబ్యాంకు లింకేజీ ద్వారా డ్వాక్రా మహిళలకు 6.77 కోట్లు చెక్కులు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్ అందజేశారు అలాగే బూర్గంపాడు అశ్వాపురం మండలాల కు చెందిన ఆరుగురు దివ్యాంగులకు ఈ ఆర్ఎస్ స్కీం ద్వారా 100% సబ్సిడీతో 50 వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం 30 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, ఏపిఎం నాగార్జున, సిడిపిఓ రేవతి , సీసీలు, సూపర్వైజర్లు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల అధికారులు మహిళ సమాఖ్య, మహిళలు , లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# పోలింగ్ బూతులు ఏర్పాటుపై ఏమైనా అపోహలు ఉంటే తెలియజేయండి

**మండల అభివృద్ధి అధికారి బయ్యారపు అశోక్**




**చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)–** రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, ఎన్నికలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధారిటీ చే ఆమోదం పొందిన డ్రాఫ్ట్ పోలింగ్ బూతుల వివరాలను శనివారం అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అలాగే ఎంపీడీవో కార్యాలయంలో నోటీస్ బోర్డులో ప్రచురించడం జరిగిందని ఎంపీడీవో బి అశోక్ తెలిపారు. పోలింగ్ బూతుల ఏర్పాటు పై ఏమైనా అపోహలు, సందేహాలు, ఉంటే ఈనెల 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు చంద్రుగొండ ఎంపీడీవో కార్యాలయంలో అభ్యర్థనలను స్వీకరించబడునని తెలిపారు.

# గ్రామ కాంగ్రెస్ నాయకుడికి పితృ వియోగం

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :** స్థానిక బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు తండ్రి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు వెంకులు (84) శుక్రవారం సాయంత్రం 7 గంటల సమయంలో ఆకస్మికంగా మృతి చెందారు. వెంకులు మృతి పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. శనివారం ఆయన పార్థివ దేహాన్ని టిపిసిసి సభ్యులుపైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, బోనకల్ సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు,మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, మాజీ జడ్పిటీసీ బానోతు కొండ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బిపి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య సైదా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, భూక్య భద్రు నాయక్, శివాలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, కనగాల నాని, ఆళ్ల నాగరాజు, యార్లగడ్డ కృష్ణయ్య, రాయల ప్రభావతి, తదితర ముఖ్య నాయకులు సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.